# జీవిత సభ్యత్వం

## 2011 నవంబరు - డిశంబరు లలో పంపిన వారి వివరాలు

| క్ర.సం | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | నవంబర్ 2011 | మీరా స్మారక గ్రంధాలయం,నర్సాపురం కేరాఫ్ పేర్రాజు గారు, మోరి గ్రామం | 1000.00 |
| 2. | నవంబర్ 2011 | జి. శాస్త్రి (ఆర్.టి.సి), హైదరాబాద్ | 500.00 |
| 3. | నవంబర్ 2011 | జె.వి. నరసిహారావు, సికింద్రాబాద్ | 500.00 |
| 4. | నవంబర్ 2011 | కె.వి. రామారావు, కొవ్వూరు | 900.00 |
| | | **మొత్తం** | **2900.00** |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు). 2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు. 3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది. 4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది. 5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32, జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087 .**
**ఫోన్: 99595-53218**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.
**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2009-2011, **Dt.07-01-2009**



# మెహెర్‌బాబా

**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 7 హైదరాబాద్ డిశంబరు 2011 పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com** **వార్షిక సభ్యత్వం : రూ.100/-**

# 43వ అవతారుని అమరతిథి

అవతార్ మెహెర్‌బాబా 43వ అమరతిథి 2012 జనవరి 31, మంగళవారం జరుగుతుందని బాబా ట్రస్టు ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇందుకుగాను జనవరి 30, సోమవారం 8 గంటల నుండి ఫిబ్రవరి ఒకటో తేది 12 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు మెహెరాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు ట్రస్టువారు ఒక ప్రకటనలో తెలిపారు.

అమరతిథికి విచ్చేసే బాబా ప్రేమికులకు దిగువ మెహెరాబాద్‌లో బస ఏర్పాటు చేశామని, ఇందుకు గాను ప్రతి ఒక్కరికి రూ. 50/– చొప్పున (7 సంత్సరములలోపు పిల్లలకి అవసరం లేదు) **నగదును మని ఆర్డరు లేదా బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా 2012 జనవరి 7 లోగా ఈ క్రింది అడ్రస్సుకు** పంపవలెనని ట్రస్టు సభ్యులు కోరారు. **అడ్రస్సు: Amartithi Donations, Avatar Meherbaba PPC Trust, Post Box No. 31, Kings Road, AHMEDNAGAR- 414 001, Maharastra State** పంపవలెను. **M.O** ఫారంపై అమరతిథి డొనేషన్ అని, స్త్రీ, పురుషులు ఎంతమంది అని వివరంగా వ్రాసి పంపవలెను.

దిగువ మెహెరాబాద్‌లో పరుపులు కోరువారు ఈ క్రింది అడ్రస్సుకు ప్రతి ఒక్కరికి రూ. 50/– చొప్పున పంపవలెను. **Smt Usha Ashok Seth, Bunglow No. 93, Ushakaal, Anand Nagar, Gulmohar Road, AHMEDNAGAR - 414 003.** అహ్మద్‌నగర్ రైలు, బస్టాండ్‌ల నుండి జనవరి 30, 31 తేదీలలో మెహెరాబాద్ వరకూ ఆర్‌టిసి వారి బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనగోరువారు **తమ వివరాలు 2011 డిశంబరు 31లోగా Mehernath B. Kalchuri, Trustee, Avatar Meher Baba PPC trust, Post bag No. 31, Kings Road, AHMEDNAGAR - 414 001, Maharastra State** పంపవల్సిందిగా మనవి.

## మెహెరస్థాన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు

అమరతిథి సందర్భంగా మెహెరాబాద్ వెళ్ళలేనివారికోసం మెహెరస్థాన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసామని శ్రీ వై.యస్.రావు ఒక ప్రకటనలో తెలిపారు. మెహెరస్థాన్ ధర్మశాలలో భోజన, బస ఏర్పాట్లు జనవరి 30 నుండి ఫిబ్రవరి 1వరకూ చేశామని ఆయన అన్నారు.

## ఆంధ్రా క్యాంటీన్

మెహెరాబాద్‌లో అమరతిథి సందర్భంగా ఆంధ్రా క్యాంటీన్ ఎప్పటిలా ఈ ఏడాది కూడా ఏర్పాటుచేస్తున్నామని, ఐతే ఇందుకోసం బాబా ప్రేమికులు ఎవరూ విరాళాలు ఎవరికీ ఇయ్యవల్సిన అవసరంలేదని బాబా ప్రేమికులు గమనించాలని ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రసాద్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.





## మెహెర్‌బాబా సందేశం

ఈ విశ్వమునకు ప్రభువును
మీ ప్రేమకు దాసుడను.

**I am the Lord of the Universe**
**I am slave to your love**

– మెహెర్‌బాబా

గౌరవ సంపాదకులు
మల్లాది కృష్ణానంద్
**99595–53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

వ్యవస్థాపకులు:
దశిక ప్రసాదరావు
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | 42వ అమరతిథి | 6–15 |
| 3. | అమరతిథిలో బాబా ప్రసాదం | 16 |
| 4 | తణుకు సహవాస్ | 17 |
| 5. | నమే భక్త ప్రణశ్యతి | 18 |
| 6. | ఆంధ్రా గెస్టుహౌస్ | 19 |
| 7. | లార్డ్ మెహెర్ | 20–27 |
| 8. | కృష్ణ నాయర్ | 28–34 |
| 9. | తప్పిపోయిన తనయుడు | 35 |
| 10. | బాటసారులు | 36–37 |
| 10. | ప్రార్ధనలు | 38–39 |

ఉత్తర ప్రత్యుత్తరాలకు
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# యాప్రాల్‌లో ఏకాహం

**2012 ఫిబ్రవరి 12 ఉదయం 5 గంటల నుండి సా॥ 5 గంటల వరకు**

2012 ఫిబ్రవరి 12, ఆదివారం ఉదయం 5 గంటల నుండి సా. 5 వరకూ మల్లాది కృష్ణానంద్ గారింట్లో **(గోదావరి గార్డెన్స్, ప్లాట్ నంబరు 32, యాప్రాల్, సికింద్రాబాద్- ఫోన్-99595 53218)** మెహెర్‌బాబా వారి ఏకాహం ఏర్పాటు చేసినట్లు బాబా ప్రేమికులు అధికసంఖ్యలో పాల్గొనవల్సిందిగా కోరుతున్నారు. సికింద్రాబాద్‌లోని పాస్‌పోర్టు ఆఫీసు నుండి యాప్రాల్‌కు ఆర్. టి. సి. బస్సు నంబరు 24, 24 బి ప్రతి ఐదు నిముషాలకు ఉన్నాయని, ఆ బస్సులో యాప్రాల్ ఆంధ్రా బ్యాంకు, వాటర్‌ట్యాంకు బస్టాపు దగ్గర దిగి, గోదావరిగార్డెన్ గార్డెన్స్‌ను చేరుకోవచ్చని ఆయన తెలిపారు.

## క్రొత్త పుస్తకం

మెహెర్‌బాబా మాస పత్రిక తరపున **'మెహెర్‌బాబాతో కేశవ నారాయణ్ నిగం'** అనే పుస్తకాన్ని త్వరలో ప్రచురించి బాబా ప్రేమిక పాఠకులందరికీ అవతారుని 43వ అమరతిథి నాటికి అందజేయ్యాలని చిన్న ప్రయత్నం చేస్తున్నాం. కేశవ్ నారాయణ్ నిగం – హమీర్‌పూర్ జిల్లావాసి. మెహెర్‌బాబా ఆదేశాల మేరకు **My Life Story with Avatar Meher Baba** అనే గ్రంధాన్ని ఇంగ్లీషులో స్వీయ రచన చేశారు. ఆ దరిమిలా ఈ గ్రంథం హిందీ భాషలో కూడా అనువదించి ప్రచురించడమైంది. కాగా మెహెర్‌బాబా మాస పత్రికలో 2010 ఆగస్టు నుండి 2011 మార్చి దాకా, 8 నెలలు ఈ గ్రంధంలోని అనేక ముఖ్యాంశాలను సంక్షిప్తంగా తెలుగులో అనువదించి ప్రచురించాం.

కేశవ్‌జీకి సంబంధించిన ఈ గ్రంధం ఇంగ్లీషు – హిందీ భాషల్లో రెండు దశాబ్దాల క్రితమే ప్రచురితమవగా, ఇంత కాలానికి ఆ మహనీయుని గురించి తెలుగులో గ్రంధస్తం చేసి ప్రచురించి అందరికీ అందుబాటులో వుంచే అవకాశం కలిగింది. దయచేసి పరిశీలించండి. స్పందించండి!! (ఎస్.ఎమ్.ఎస్: 9959553218).

## పత్రిక నిలుపుదల

మెహెర్‌బాబా పత్రికకు వార్షిక సభ్యత్వం గత ఏడాది నుంచి చెల్లించని వారి సంఖ్య సుమారు 200 మందికి పైగా వుంది. దయచేసి వీలుచూసుకుని త్వరలో తమ వార్షిక సభ్యత్వం చెల్లించి పత్రికా యాజమాన్యంతో సహకరించవల్సిందిగా మనవి.

కాగా 2012 ఫిబ్రవరి సంచిక నుండి సభ్యత్వం చెల్లించని వారందరికీ పత్రిక నిలిపివేయవలెనని నిర్ణయించడమైనదిగా గమనించగలరు.





## సంపాదకీయం

## బాబా ప్రేమలో ఎవరు గొప్ప?

మెహెర్‌బాబా సాక్షాత్తూ అవతార పురుషుడు. ఈ యుగావతారుడు. ప్రేమావతారుడు. ఆయన్ని ప్రేమగా ఆరాధించేవారందరినీ ఆయన సమానంగా ప్రేమిస్తారు.

మెహెర్‌బాబాను ఎవరు ఎక్కువగా ప్రేమిస్తున్నారు?

ఎవరు తక్కువ అనే ప్రశ్న తలెత్తితే మీరేం సమాధానమిస్తారు.

ఈ ప్రశ్న ప్రశ్నలాగే మిగలకుండా బాబావారే ఒక సందర్భంలో తన సందేశం ఇలా ఇచ్చారు. ఇదొక వాస్తవ సంఘటన. ఆ వివరాల్లోకి వెళితే...,

1962 జూలై 4వ తేది. బాబా ఆనాడు గురుప్రసాద్‌లో ఉన్నారు.

ఇంతక్రితం అనుకున్న ప్రశ్ననే శ్రీ జి.యస్.యన్. మూర్తి బాబాని నేరుగా అడిగారు.

బాబా చిరునవ్వులు చిందిస్తూ, గురుప్రసాద్ హాలులో కూర్చున్న ఒక ప్రేమికుడిని చూపిస్తూ – ఆయన నన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు. అది నాకూ తెలుసు. ఐతే ఆయన బాబా సహవాస్‌లకు, మేళాలకు మరి ఏ ఇతర బాబా కార్యక్రమాలకు హాజరుకానేకాడు. వాటన్నింటికీ దూరంగా హాయిగా అతని ఇంటిపట్టునే వుంటాడు. ఐనప్పటికీ ఆయన నన్ను అమితంగానే ప్రేమిస్తున్నాడని బాబా అన్నారు.

కాసేపు ఆగి, బాబా ఇంకా ఇలా అన్నారు.

అలా చూడు..మరొక ప్రేమికుడిని తన చూపుడువేలుతో చూపిస్తూ...

ఆయన ఆరోగ్యం అంతంత మాత్రమే. సరిగ్గా నడవలేని స్థితి. అయినాకూడా...ఎంత దూరాన్నైనా లెఖ్ఖచేయక నా కార్యక్రమాలన్నింటికీ హాజరవుతాడు. మరెంతో కష్టపడి అనేక వ్యయ ప్రయాసలకోర్చి సహవాస్ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాడు. నాకు తెలిసి అతని హృదయమంతా నా ప్రేమతో నిండివుంది.

ఇకపోతే నేనైతే వారిద్దర్నీ సమానంగా ప్రేమిస్తున్నానన్నారు.

ఒక్క క్షణం నేను కళ్ళుమూసుకుండి మౌనంగా మౌనావతారుని ఎదుట కూర్చుండిపోయానన్నారు శ్రీ జియస్‌యన్. దైవీ ప్రేమలో ఒకరు ఎక్కువ – తక్కువ అంటూ లేదు కదా అని అనుకున్నాను.

క్షణకాలం తర్వాత నేను కళ్ళు తెరుస్తుండగా అవతారుడు ఏమన్నారో తెలుసా? నీవు నన్నెంతగా ప్రేమిస్తున్నావని కాదు. నీ ఎడల నా ప్రేమ ఎంత అన్నది ప్రధానం అన్నారు. **"It is not your love for Me that matters but it is My love for you that counts".**

**అదీ సంగతి!!**

### ప్రత్యేక వ్యాసం

# అవతారుని 42వ అమరతిథి

## 2012 జనవరి 31



అవతార్ మెహెర్‌బాబా భౌతికంగా మన మధ్యన లేరు. కానీ, ఆయన తన భక్తులతో, ప్రేమికులతో నిత్య సహచరునిగా వున్నాడు. మెహెర్‌బాబాను ప్రేమించే వారికి, ఆయన్ని ఆరాధించే వారందరికీ ఆయన్ని పిలిస్తే ప్రతిక్షణం పలుకుతున్నాడు. మనస్సులో అనుకున్నదే తడవుగా ఆయన వారికి మరింత చేరువగా వుంటున్నాడు.

మెహెర్‌బాబా 1969 జనవరి 31న తన భౌతికదేహ త్యాగం చేశారు.

మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రానికి సుమారు 5 కి.మీ. దూరంలో, అహ్మద్‌నగర్- డోండ్ రహదారిలో గల మెహెరాబాద్‌లో, చిన్న కొండపైన, మెహెర్‌బాబా సమాధివుంది. ఈ సమాధిని 1920వ దశకంలోనే మెహెర్‌బాబా స్వీయ పర్యవేక్షణలో చాలా నిరాడంబరంగా నిర్మించారు.

2012 జనవరి 31న మెహెర్‌బాబా 43వ అమరతిథి వార్షికోత్సవాలు జరుగుతున్నాయి.

బాబా భక్తులు అధికసంఖ్యలో వీలున్న వారందరూ జనవరి 30 నాటికే మెహెరాబాద్‌లోగల బాబా సమాధి ప్రాంగణానికి చేరతారు. జనవరి 30,31 ఫిబ్రవరి 1వ తేదీలలో మూడు రోజులు, ప్రత్యేక అమరతిథి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తున్నారు.

కాగా, రాష్ట్రంలో కూడా పలు ప్రాంతాలలో, మెహెర్‌బాబా సెంటర్లలో జనవరి 31న అవతారుని అమరతిథి వేడుకలు జరుపుతారు. మెహెరాబాద్‌దాకా వెళ్ళలేని వారు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో గల మెహెరస్థాన్‌కు, హైదరాబాద్‌లోనైతే ఈసామియాబజార్‌లోని కోఠి మెహెర్ సెంటర్, లేదా జూబ్లిహిల్సు రోడ్డు నంబరు 36 చివరన గల జూబ్లి సెంటర్‌లకు బాబా ప్రేమికులు పెద్దఎత్తున హాజరవుతారు. అలాగే, రాష్ట్రంలో గల అన్ని జిల్లాలలో మెహెర్‌బాబా కేంద్రాలున్నాయి. అన్నింటా కూడా అమరతిథి వేడుకలు ఘనంగా జరుపుతారు. అవతార్ మెహెర్‌బాబా 1969 జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల సమయంలో భౌతిక దేహత్యాగం చేశారు. కాబట్టి మెహెర్‌బాబా





భక్తులందరూ మెహెరాబాద్‌లోని బాబా సమాధి దగ్గర జనవరి 31న మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 వరకూ మౌనావతారుడు మెహెర్‌బాబాను స్మరిస్తూ- అందరూ మౌనంగా ఉంటారు. అదేవిధంగా అన్ని మెహెర్‌బాబా కేంద్రాలలో ఆ సమయంలో బాబా భక్తులు మౌనం పాటిస్తారు.

**ఏదేని కారణంగా, పని ఒత్తిడిలో బాబా కేంద్రాలకు వెళ్ళలేనివారు వారెక్కడ వున్నా జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 నిముషాల సమయంలో మెహెరుడిని తలుచుకుంటూ అవతారుని దివ్యాశీశ్శులు పొందగలరు. ఇదొక అరుదైన మహత్తర అవకాశంగా భావించవల్సింది.**

మెహెర్‌బాబా 1925 జూలై 10 నుండి మౌనంలో వున్నారు. మౌనంగా వుంటూనే ఆయన అనేక సందేశాలు సమస్త మానవాళి కోసం అందజేశారు. మౌనంగా వుంటూనే – ఆయన గాడ్ స్పీక్స్- **'భగధ్వచనం'**- అనే గ్రంథం రాశారు. ఇప్పటికే అనేక దఫాలు పునర్ముద్రితమైన ఈ గ్రంథం, కనీసం ఒకసారైనా చదవమని బాబా తన భక్తులను కోరారు. ఈ గ్రంధాన్ని మహాత్మాగాంధీకి, భారత తొలి ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ, ఇలా పలువురు పెద్దలు- ప్రముఖులకు సయితం బాబా భక్తులు అందజేశారు. అన్ని బాబా కేంద్రాలలో భగవద్వచనం ప్రతులు లభ్యమవుతున్నాయి.

మెహెర్‌బాబా మానవ రూపంలో వచ్చిన సాక్షాత్తూ ఈ యుగావతారుడు, భగవంతుడు. భగవంతుడు మానవరూపంలో మన మధ్యకు వచ్చినప్పుడు ఏ యుగంలోనైనా – భగవంతుడిని దరిచేరి, ఆదరించి, ప్రేమించిన వారి సంఖ్య పరిమితంగానే వుంటుంది.

**అనంతమైన భౌతిక బాధలు**

మెహెర్‌బాబా సమస్తమానవాళి కోసం భౌతికంగా అనంతమైన బాధలు అనుభవించారు.

ఎన్నో సంవత్సరాలు ముందుగానే మెహెర్‌బాబా 1969 జనవరి 31న తన దేహత్యాగం గురించి అనేక సంకేతాలు ఇచ్చారు.

1969 ఏప్రిల్ 10 నుండి జూన్ 10 వరకూ మూడు నెలలు పూనేలోని గురుప్రసాద్ భవనంలో తన దర్శనం – సహవాస్ తన ప్రేమికులకు ఇస్తానని మెహెర్‌బాబా ప్రకటించారు. కానీ, 1969 జనవరి నెలలోనే ఆయన ఆరోగ్యం బాగా క్షీణించింది. ఆయన దేహంలోని రక్తంలో యూరియా శాతం అనూహ్యంగా పెరిగింది. ఇది పరిశీలించిన వైద్యులు మెహెర్‌బాబాను తక్షణం వైద్య పరీక్షల నిమిత్తం పూనేలోని పెద్ద ఆసుపత్రికి తరలించాలని కోరారు. కానీ, మెహెర్‌బాబా అందుకు అంగీకరించలేదు. ఆయన దగ్గర అతి సన్నిహితంగా వుండే బాబా ప్రేమికులు బాబా మండలి సభ్యుల ఆవేదనను ఆయన సున్నితంగా తిరస్కరించారు.

**If you want me to drop this body, then take me to Poone!**

**Otherwise, don't talk of going there** అని బాబా సంజ్ఞలతో పూనేకి వెళ్ళడాన్ని వారించారు. అదేసమయంలో మండలివారిని బుజ్జగించే ధోరణిలో –తన దర్శన సహవాస్ విషయమై ప్రస్తావిస్తూ– నేను నా భక్తులకు, ప్రేమికులకు పడుకుని దర్శనమిస్తాను. అలాచేస్తే బాగుండదా?? అని ప్రశ్నించారు.

**"If I give my darshan to my lovers lying down, would there be anything wrong in that, He asked"** అలా ఏం లేదు బాబా. నీకు ఎలా వీలుగా వుంటుందో అదే మేమందరం కోరుకుంటాం అని, బాబా మండలి జవాబిచ్చారు.

1969 ఏప్రిల్ నుండి మూడు నెలల పాటు పూనేలో దర్శన – సహవాస్ నిర్వహిస్తామని సమాచారం అందరికీ పంపాం. బాబా ఆరోగ్య పరిస్థితి బాగాలేదు కదా! ఈ పరిస్థితుల్లో బాబా దర్శన కార్యక్రమం సాధ్యమవుతుందా? వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తే ఎలా వుంటుంది అని బాబా మండలి వారు ఆందోళన చెందుతుంటే, ఇది గమనించిన అవతారుడు ఏమన్నారో తెలుసాండి!!

ఈ దఫా తానిచ్చే ఆఖరి దర్శనం చాలా విభిన్నమైంది. మౌనావతారునిగా తానిచ్చే ఈ దర్శనం చిట్ట చివరిది, అనన్య సామాన్యమైనదీను– అని బాబా నిర్ద్వందంగా ప్రకటించారు.

**"It will be different from all darshans, and it will be the last in silence. It will be the darshan of darshans unparalleled".** అన్నారు.

ఇలాగే మరో సందర్భంలో "ఏమీ ఆలోచించకండి. బాధపడొద్దు. ఈ నెలాఖరు కల్లా (జనవరి 1969) అంతా బాగు– బాగు"– అని సందేశమిచ్చారు.

**Don't worry. All will be well by the end of this month**

ఈ మాటల్లో నిక్షిప్తమైన గూఢార్థం మెహెరుని సన్నిహితులు సయితం చివరిక్షణం దాకా గ్రహించలేదు.

జనవరి 10 నాటికి అవతారుని ఆరోగ్యం క్రమేణా క్షీణించసాగింది.

**I am God and I suffer for everyone, but if you go on serving me as conscientiously as you are now, I will get well** అని బాబా అన్నారు.

జనవరి 12 తర్వాత బాబా మండలి హాలులోకి రాలేదు. రోజురోజుకీ ఆయన ఆరోగ్యం మరింత క్షీణించసాగింది. మండలి సభ్యురాలు డాక్టర్ గోహెర్ బాబాకు దగ్గరగా వుండి – వైద్య సేవలు అందజేసింది.

బాబా ఆరోగ్యం బాగాలేకున్నా– తన మండలి ప్రేమికుడు– భావూ కల్చూరీ జన్మదినం జనవరి 13న గుర్తుంచుకుని, ఆరోజున బాబా ఆయన్ని దగ్గరగా తీసుకుని, ప్రేమతో తన ఆలింగనం ఇచ్చారు.

మెహెరాబాద్‌లో జనవరి 14న సంక్రాంతి పండుగను వేడుకగా జరుపుకున్నారు. ఆ





రోజున పాశ్చాత్య బాబా ప్రేమికుడు డాన్–ఇ–స్టీవెన్స్– బర్త్‌డే జరిపారు. బాబా అందరికీ స్వీట్లు పంచారు. డాన్‌కు బాబా తన ఆలింగనం ఇచ్చారు. జనవరి 24న బాబా ప్రేమికుడు ఆస్ట్రేలియన్ దేశీయుడు, కవి– పండితుడు ఫ్రాన్సిస్ బ్రాబ్‌జాన్ బర్త్‌డేని కూడా బాబా సమక్షంలో జరుపుకున్నారు. ఆ రోజున బాబా ఆయన్ని ప్రేమతో తన అక్కున తీసుకున్నారు. ఆ రోజు రాత్రిపూట భావూజీతో బాబా సంజ్ఞలతో ఇలా అన్నారు.

"నేను చెప్పేది శ్రద్ధగా వినమని ఆదేశిస్తూ – నా జీవిత చరిత్రని పద్యరూపకంలో రాయమని ఆదేశించారు.

బాబా తీవ్ర అనారోగ్యంతో బాధలో వున్నారు. అంతటి బాధలో కూడా బాబా భావూజీని 800 పుటలలో తన జీవిత కథను, అందరికీ అర్థమయ్యేరీతిలో, సులువుగా వుండే భాషలో రాయమని, తన సహాయం భావూకు తప్పక ఉంటుందని అన్నారు.

నీవు ఏది రాసినా నాకు నచ్చుతుందని మెచ్చుకోలుగా ప్రోత్సహించారు.

నీవు బాగా రాయగలవని, బాబా భావూకి కితాబిచ్చారు.

**Listen carefully to what I say. I am giving you very important work. I want you to write my biography in verse.**

ఈ మాటలు బాబా చెప్పేటప్పుడు ఆరోగ్యం బాగాలేక తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆ బాధను చూడలేక యిప్పుడేమీ వద్దు బాబా – నీ ఆరోగ్యం కుదుటపడ్డాక అన్నీ వివరంగా చెబుదువులే అన్న భావూ మాటల్ని లెక్కచేయక, బాబా తన సంజ్ఞలు కొనసాగిస్తూ

**I tell you honestly. Remember it, I like your writing very much. And when I like it what more do you want** అని తిరిగి అన్నారు.

బాబా ఆదేశాల ప్రకారం భావూజీ ఆ దరిమలా హిందీలో అవతారుని జీవిత చరిత్రను 'మెహెర్ దర్శన్' పేరిట పద్యంలోనూ, వచనంలో – **'మెహెర్‌ప్రభు'** అని రాశారు.

అలాగే ఇంగ్లీషులో ఈ గ్రంథం Lord Meher పేరిట లభిస్తోంది. అవతారుని సమగ్ర జీవితచరిత్ర, ఎనిమిది సంపుటాలలో, ఐదువేల పేజీలలో అత్యంత సరళమైన మధురమైన ఇంగ్లీషులో రాసిన ఈ గ్రంథం ప్రతిఒక్కరూ చదవాలి. ప్రతి బాబా ప్రేమికుని ఇంట్లో ఈ పుస్తకాలు ఉండటం ఎంతో అవసరం.

పద్యరూపంలో హిందీలోని మెహెర్‌దర్శన్, తెలుగులో **"మెహెర్‌దర్శన్"** పేరిటనే Dr. MBVIR శర్మ– 'ద్విపదలో' అనువదించారు. శ్రీ దశిక ప్రసాదరావు, మెహెర్‌బాబా పత్రిక వ్యవస్థాపకులు ఈ గ్రంథాన్ని ప్రచురించి– బాబా ప్రేమికులందరికీ అందజేశారు. "It was His wish that I write it and by doing so, I have fulfilled His last orders to me" అని భావూ బాబా ఎడల తన విధేయత ప్రకటించారు.

జనవరి 29 నాటికి బాబాకు Jolts – ఈడ్పులు వంటి వాటితో తీవ్ర బాధ అనుభవించారు. ఈ సమయంలో జనవరి 30న బాబా తన మండలి సభ్యుడు,

అవతారునికి అత్యంత సన్నిహితుడైన ఏరుచ్‌ని పిలిపించి, మెహెరాబాద్‌లో వుంటున్న బాబా మండలి సభ్యులు పాద్రీ, ఛగన్– లను మెహెరాజాద్‌కు (బాబా నివాసముంటున్న ప్రాంతం) ఏడురోజులు ఇక్కడ వుండేలా వారిని రమ్మనమని కబురు పంపమన్నారు.

ఈ కబురు అందగానే పాద్రీ మెహెరాజాద్‌కు వచ్చాడు. పాద్రీ మెహెరాజాద్‌కు వెళ్ళాక, మెహెరాబాద్‌లో వుంటున్న మహ్మద్‌మస్తు, స్థానిక బాబా ప్రేమికుడు– 'సిద్దూ'ని పిలిచి పాద్రీ గురించి వాకబు చేయగా, సిద్దూ జరిగిన విషయమంతా క్లుప్తంగా మస్తుతో చెప్పాడు. ఈ మాటలు విన్న మస్తు, పాద్రీ రేపటికల్లా తిరిగి వస్తాడులే! అని అన్నాడు. **'దాదా'** (బాబా) కూడా రేపు ఇక్కడకు వస్తున్నాడు. గుస్తాద్‌జీలో (ఆయన 1958లో మరణించాడు) కలుస్తున్నాడని చాలా స్పష్టంగా మహ్మద్ మస్తు సిద్దూతో అన్నాడు.

మహ్మద్ మస్తు మాటలు సాధారణంగా అందరికీ అర్థంకావు. అలాంటిది ఈ నాలుగు మాటలు మాత్రం మహ్మద్‌మస్తు చాలా సుస్పష్టంగా పలికాడని సిద్దూ పేర్కొంటాడు.

## Remember this I am not this body:

ఎప్పటిలాగా భావూజీ రాత్రి కాపలాదారునిగా 1969 జనవరి 30న బాబా సమక్షంలో వున్నారు. అప్పుడు సమయం రాత్రి 9.15 నిముషాలు. బాబా చాలా ఆనందంగా కనిపించారు. ఆరోగ్యంగానూ అగుపించారు. బాబా భావూజీతో సంజ్ఞలు చేస్తూ ఇది గుర్తుంచుకోండి!! నేను ఈ శరీరాన్ని కాదు.

"Remember this -- I am not this body" – అని బాబా ప్రకటించారు.

అనంతరం – మండలి ప్రేమికుడు అలోబా తన డ్యూటీకై వచ్చాడు.

నీవు వెళ్ళి విశ్రాంతి తీసుకో అని బాబా భావూతో అన్నారు.

ఐతే, ఒక గంట తర్వాత తిరిగి బాబా – భావూజీని పిలిపించారు.

**ఈ సమయంలో భావూజీతో బాబా కేవలం రెండు మాటలు మాట్లాడారు.**

**याद रख** – గుర్తుంచుకో!! I am not this body

నేను ఈ శరీరాన్ని కాదు. నేను భగవంతుడిని అని స్పష్టంగా ప్రకటించారు.

ఇలా మాతో బాబా చాలాసార్లు అన్నారు. కానీ ఈ దఫా బాబా याद रख – I am not this body అన్న మాటలు నా హృదయానికి తాకేలా, బాబా తన సంజ్ఞలతోకాక – తన గొంతుతో చాలా స్పష్టంగా అన్నారని, భావూజీ ఆనాటి రాత్రి మాటలు తన జ్ఞాపకాలుగా చెప్పారు.

**"Although Baba's voice was feeble," Bhau recalled, "the sound was audible and clear, and its intensity and impact very, very force-ful. It conveyed so great an impression, that my mind itself neither registered nor questioned the fact that Baba was speaking"**





**"Yes- Baba is not the body" – I said**

**" Don't be anxious" Baba gestured. Don't worry about me.**

**Go to sleep.** బాబా గొంతు చాలా నీరసంగా వుంది. కానీ చాలా స్పష్టంగా నా చెవులకు బాబా మాటలు వినపడినాయి. నేను కూడా వినయంగా అవును బాబా– నీవు భగవంతుడివి. ఈ శరీరధారివి మాత్రం కాదన్నాను.

ఆందోళన చెందవద్దు.

నా గురించి ఆలోచించకండి. వెళ్ళి నిదురపో– అని తిరిగి బాబా సంజ్ఞలతో తనకు సూచించారని భావూ అన్నారు.

జనవరి 30న బాబా సుమారు నాలుగు గంటలు బాగానే విశ్రాంతి తీసుకున్నారు. ఈడ్పులయితే తరచు తీవ్రంగానే వచ్చాయి. మరో ఏడురోజుల తర్వాత నేను నూరుశాతం బాగవుతాను. ఇక ఆపై ఈ బాధలు నాకుండవు అని బాబా ఏరుచ్‌తో అన్నారు.

జనవరి 31 ఉదయం 7 గంటలకు బాబా పురుషమండలి అందరూ బ్రేక్‌పాస్ట్‌కు వెళ్ళమని చెప్పారు. స్త్రీ మండలి మెహెరా– మణి– తదితరులందరూ బాబా సమక్షంలో వున్నారు.

బాబాని అమితంగా ప్రేమించే– స్త్రీ మండలిలోని మెహెరా కానీ, వైద్యులు కానీ– బాబాకు దగ్గరగా వుంటే ఆ క్షణంలో బాబాకు ఎలాంటి ఆరోగ్య సమస్య వుండేది కాదు.

అదే ఆ రోజూ జరిగింది. స్త్రీ మండలి సభ్యులు బాబా గదిని శుభ్రం చేశారు.

అనంతరం 8 గంటల సమయంలో బాబా తన దగ్గరకి మండలి వారినందరినీ పిలిపించారు. బాబా వారందరితో ముచ్చటించారు.

Goher is not responsible for my health. Remember this that, I am God, అని సంజ్ఞలతో మండలి వారిని హెచ్చరించారు.

ఆ తర్వాత తిరిగి తీవ్రమైన ఈడ్పులు వచ్చాయి. డా।। గోహెర్ ఇంజక్షన్‌లు యివ్వబోతుంటే, బాబా ఆమెను వారిస్తూ– నేను భగంతుడినన్న సంగతి మరచిపోవద్దన్నారు. పాద్రీ హోమియో పిల్స్ ఇచ్చాడు.

పూనేలో వుంటున్న ప్రముఖ వైద్యనిపుణులు డా।। గిండే కోసం కబురు పంపారు.

కానీ ఆయన సమయానికి రాలేదు. డా।। గిండే వచ్చాడా? అని బాబా తరచు అడిగారు. మధ్యాహ్నం 12 సమయంలో వచ్చిన తీవ్రమైన ఈడ్పులు బాబాను కుదిపివేశాయి.

దాంతో ఆయన శ్వాస స్తంభించింది.

ఆ తర్వాత 12.40 ని।। అహ్మద్‌నగర్ నుంచి బాబా కార్యదర్శి– ఆదీ.కె.ఇరానీ, డా।। గిండే వచ్చారు.

అనేక దఫాలు చర్చలు జరిపాక, మండలి సభ్యులందరూ మెహెరుడ్ని మెహెరాబాద్‌కు – ఆయన ముందుగా నిర్మించుకున్న సమాధి ప్రాంగణానికి తీసుకెళ్ళాలని నిర్ణయించారు.



ఈ మేరకు బాబా ప్రేమికులందరికీ టెలిగ్రాంలు పంపారు. పలు దినపత్రికలు ఈ వార్తను విస్తృతంగా ప్రచురించాయి. ఆకాశవాణి, బిబిసి ప్రసార మాధ్యమాలు కూడా తమ వార్తలలో బాబా భౌతిక దేహత్యాగం గురించి ప్రసారం చేశాయి.

సాధారణంగా మానవ మృతదేహాన్ని, శ్వాస ఆగిన తర్వాత కనీసం 20 గంటల్లో సమాధి లేదా ఖననం చేయాలి. ఈ విషయమే ప్రముఖ వైద్యులు డా॥ గిండే ప్రస్తావిస్తూ, ఫిబ్రవరి ఒకటో తేదీ ఉదయం 10 గంటలకు బాబాను సమాధిలో వుంచాలని తొందరచేశారు.

ఐతే, బాబా ఆఖరి దర్శనంకోసం దేశం నలుమూలల నుండి ఎందరో ప్రేమికులు వస్తున్నామని, అప్పటిదాకా వేచివుండాలని విజ్ఞప్తులు చేస్తూ- అనేక టెలిగ్రాంలు ట్రస్టువారికి అందాయి. అలాగే ఎందరో విదేశీయులు సయితం తాము బయల్దేరామని, తాము వచ్చేదాకా సమాధి కార్యక్రమాన్ని వాయిదా వేయ్యాల్సిందిగా అభ్యర్థనలు కోకొల్లలుగా వచ్చాయి.

మెహెరాబాద్‌లో డా॥ గిండే మాత్రం ఈ వాయిదా విషయంలో సముఖంగా లేరు.

ఎందరో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి ఆనాడు అవతారుని దివ్యదర్శనం పొందారు. ప్రభుత్వ ఆఫీసుల్లో పనిచేసేవారు- సెలవలు వుండీ లేక- తగిన అనుమతి తీసుకోకుండా- కట్టుబట్టలతో హుటాహుటిని మెహెరాబాద్ చేరిన వారెందరో!!

జనవరి నెలలో మెహెరాబాద్‌లో విపరీతమైన చలి. ఉన్ని దుస్తులు వాడకం తక్కువగావుండే తెలుగు ప్రాంతీయుల బాధ వర్ణణాతీతం.

విశాఖ నివాసి శ్రీ త్రినాథ్ రథో గారి విషయానికి వస్తే- ఆయన తరచు చెప్తుంటారు, బాబా కబురు తెలియగానే తాము చిన్నకారు నొకదాన్ని మాట్లాడుకుని మెహెరాబాద్‌కు ప్రయాణమయ్యారన్నారు.

ఐదుగురు ప్రయాణించగల కారది. బాబా ప్రేమికులు మరొకరు తానుకూడా





వస్తానన్నారు. ఎవరో ఒకర్ని తగ్గించాలి కదా! దాంతో శ్రీ రథో ఆయన భార్యను నిలిపివేసి, బాబా ప్రేమికునికి స్థానం కల్పించామన్నారు. ఇదొక రకమైన బాబా ప్రేమలో త్యాగం అన్నా అతిశయోక్తి కాదు. మెహెరాబాద్ చేరారు. బాబా దర్శనం చేసుకున్నాక ఒంటిపైన దుస్తులు మార్చాలని ప్రయత్నించి సూట్‌కేస్ తెరిస్తే - శ్రీమతి రథో గారి చీరలున్నాయి. ఆఖరి నిముషపు ప్రయాణపు తొందరలో తెలియక పెట్టెలు మారాయి. ఆవిడ చీరలతోనే చలికి తట్టుకున్నానని, ఇదొక అవతారుని దివ్యలీలగా భావించానని- శ్రీ త్రినాథ రథో- చెప్పడం- మాకింకా గుర్తుంది.

చిన్న విషయాల్లో కూడా అవతారుని దివ్యలీలను బాబా ప్రేమికులు గమనించాలి.

తన ప్రేమికులందర్నీ అవతారుడు కంటికి రెప్పలా కాపాడతానన్నారు. ఈ విషయం ఆయన భక్తులకు - ప్రేమికులకు గల అనుభవాలు ఎన్నో. ఇలా ఆనాడు హుటాహుటిన మెహెరాబాద్‌కు బయల్దేరిన వారి సంఖ్య అసంఖ్యాకం అనొచ్చు.

ఐతే డా॥ గిండే, ఫ్రాన్సిస్ బ్రాబజాన్‌లు త్వరగా బాబా సమాధి కార్యక్రమం ముగించాలని గట్టిగా పట్టుపడుతున్నారు. అంతే పట్టుదలతో మరికొందరు బాబా మండలి సభ్యులు - దూర ప్రాంతాలనుంచి విచ్చేసే బాబా ప్రేమికులకోసం కొంతసేపు నిరీక్షించాలని పట్టపట్టారు. ఏదైతేనేమి వీరి విజ్ఞప్తి చివరాఖరకు అంగీకరించడమైంది

బాబా ముందుగా ప్రకటించినట్లు I will give darshan lying down అన్న మాటలకు అర్థం - మండలి వారికి, బాబా ప్రేమికులకు ఆనాడు అర్థమయింది. ఫిబ్రవరి ఒకటో తేదీన బాబా సమాధి కార్యక్రమం నిర్వహించాలనుకున్నా ఏరోజు కారోజు వాయిదా వేస్తూ- అవతారుడి భక్తుల కోసం, ఆయన ఆఖరి భౌతిక దివ్య దర్శనం కోసం ఏడురోజుల పాటు ఉంచారు. వైద్యులు ఆందోళన చెందినట్లు అవతారుని దేహంలో ఏడురోజులలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా దేహం చుట్టూతా ఐసుగడ్డలుంచారు. ఆ ఐసుగడ్డలపై వరిపొట్టు చల్లారు. మెహెర్‌బాబా పడుకుని దివ్య దర్శనం ఇస్తున్నట్లుగానే ఆనాటి దృశ్యం చూసిన వారు చెప్తారు.

మెహెరుడి వదనం ఎంతో ప్రశాంతంగా వుంది. ఆయన ముఖ వర్చస్సు పచ్చని పసిడిగా కాంతులీనుతూ వుంది.

అవతారుని ఆఖరి దర్శనం పొందిన కొందరి అదృష్టవంతుల్లో ఈ రచయిత కూడా వున్నాడు. అప్పటికి నా వయస్సు పది సంవత్సరాలు. ఆరవ తరగతి చదువుతున్నట్లు గుర్తు. బాబాని సమాధిలో వుంచిన తర్వాత మూడవ నుంచి మొదలు ఏడవ రోజు వరకూ- మెహెరాబాద్‌లో బాబా సమాధి దగ్గర మా తల్లిగారైన మల్లాది సుశీలాకృష్ణతో కల్సిఉండే అవకాశం ఆనాడు అవతారుడు కల్గించాడు. అవతారుని ఆ దివ్య మంగళ స్వరూపంలో ఏడవ రోజున కూడా ఎలాంటి మార్పు రాలేదు.

బాబావారి కడపటి భౌతిక దర్శనార్థం దేశం నలుమూలనుంచి వచ్చే వారి సంఖ్య

వేలల్లో ఉంది. ఈ మాదిరిగా మెహెరాబాద్‌కు బాబా రాకతో – ఒక్కసారి అక్కడి గ్రామీణ వాతావరణంలో ఎంతో మార్పు వచ్చింది. రోడ్డు ప్రక్కన పలు టీ స్టాళ్ళు వెలిసాయి. ఆ ఏడు రోజులు – మెహెరాబాద్‌లో రైళ్ళు ఆగాయి. అనేక ప్రాంతాల నుంచి వచ్చే బాబా ప్రేమికులను అక్కడ దించి, వారికి అభివాదం చేసేలాగ గట్టి కూత పెట్టుకుంటూ రైళ్ళు ముందుకు సాగాయి. అప్పట్లో మెహెరాబాద్‌లో కరెంటు లేదు. రాత్రిపూట పూర్ణచంద్రుని కాంతులతో ప్రశాంతంగా ఆ పరిసరాలున్నాయి. విజయవాడ ప్రేమికులు శ్రీ చింతా సర్వారావు, శ్రీ మాజేటి రామ్మోహనరావులు రెండు/మూడవ రోజున మెహెరాబాద్‌లో అడుగిడుతూనే అహ్మద్‌నగర్ నుండి పవర్ జనరేటర్ తెప్పించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అనంతరం ప్రేమికుల సౌకర్యార్థం షామియానాల ఏర్పాటు జరిగింది. వాటిల్లోనే ప్రేమికులు భజనలు– కీర్తనలు హృదయాంతరాలలోని ఆర్తనాదాల్ని ఆలాపనగా రాత్రీ– పగలు జరిగాయి. మొట్టమొదటిగా వచ్చిన విదేశీ ప్రేమికుడు డాన్–ఇ–స్టీవెన్స్. ఆ తర్వాత హరికెన్మోర్, ఆదీ జూనియర్, రిక్ బాప్ మాన్, ఇలా పలువురు ఫిబ్రవరి 4 కల్లా మెహెరాబాద్ బాబా సమాధి ప్రాంగణానికి చేరారు.

ఎంతో వేదనతో, ఆవేదనతో మెహెరాబాద్ చేరినవారు కళ్ళనిండా నీళ్ళునింపుకుని అవతారుడ్ని దర్శించుకున్నారు. అవతారుని దర్శనం చేసుకున్నాక కొందరు తెలియని ఆనందం అనుభవించారు. మరి కొందరి రోదన అనంతంగానే వుంది. ఆ ఏడ్రోజులూ వారి బాధ వర్ణణాతీతం. మనస్తాపంతో స్పృహకోల్పోయిన వారూ ఉన్నారు.

ఆ ఏడురోజులలో బాబా దేహంలో ఎలాంటి మార్పు కనపడలేదు. బాబా చాలా ప్రశాంతంగా నిదురపోతున్నట్లే అగుపించారు. హరికెన్‌మోర్ బాబా ప్రార్థనలు 7 గం॥లకు ప్రతిరోజు ఉదయం పఠించారు. అలాగే, కేశవనారాయణ్ నిగం– మెహెర్ చాలీసా చదివాడు. బాబా ట్రస్టు విచ్చేసే ప్రేమికులకు కనీస సౌకర్యాలు కల్పించలేక పోతున్నామని, అందుకు తామెంతో చింతిస్తున్నామన్నారు. అందుకు తమదే పూర్తి బాధ్యతగా పేర్కొంటూ, బాబాని దర్శించుకున్న వారందరూ దయచేసి వారి వారి స్వగ్రామాలకు తిరిగి వెళ్ళమని విజ్ఞప్తులు చేసారు.

ఐతే, ఎవరు వెళ్తారు. బాబా సమాధి కార్యక్రమం పూర్తయ్యే వరకూ ఎవరూ అక్కడ్నుంచి కదలడానికి సుతారామం సుముఖత చూపలేదు. మెహెరుని దేహం decomposition అయ్యే పరిస్థితిలో సమాధి కార్యక్రమం చేపట్టాలని, డా॥గోహెర్ పరీక్ష చేస్తున్నారని, ఈ మేరకు ప్రతిరోజూ ట్రస్టు వారు మైకులో ప్రకటనలు చేసేవారు. ముందుగా బాబాని ఏడురోజులు అలా సమాధిలో ఉంచుతారని ఎవరూ ఊహించలేదు. ఐతే, తమాషాగా అవతారుని భౌతిక దేహంలో ఎలాంటి మార్పులు లేకపోవడంతో, దూర ప్రాంతాలనుంచి అనేక వ్యయప్రయాసలకోర్చి వస్తున్న ప్రేమికులకోసం, వారికి





వీలుగా– బాబా సమాధిని ఏరోజుకారోజు వాయిదా వేస్తూ వచ్చారు.

“ఈ భౌతిక బాధలకు రాబోయే 7 రోజులలో తాను పూర్తిగా దూరమవుతానని బాబా పలుమార్లు హెచ్చరించారు”. ఈ మాటలనే మండలి సభ్యులు బాబా సందేశంగా తీసుకుని 1969 ఫిబ్రవరి 7 శుక్రవారం మ॥ 12.15 ని॥ సమాధి కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. మరోవిశేషం, జొరాస్టరు క్యాలెండర్ ప్రకారం అవతారుని జన్మదినం ఫిబ్రవరి 7 అయింది. ఫిబ్రవరి 7 ఉ॥ 4.30 కల్లా అందరూ బాబా సమాధిని చేరారు. సరిగ్గా ఐదు గంటలకు మండలి వారితోసహా కొన్ని వేలమంది ఆ ప్రాంగణంలో వున్నారు. **“సచ్చితానంద పరమానంద– మెహెర్‌బాబా విద్యానంద”** నామ సంకీర్తన, నిరంతరంగా జరిగింది. ఆ రోజున తెల్లారేసరికే వేలాది భక్తులు సమాధి వద్ద క్యూలు కట్టారు. కొందరికి రెండు నిముషాలపాటు సమాధిలో కూర్చునే అవకాశంకూడా ట్రస్టు కల్పించింది. ఫిబ్రవరి 7 మధ్యాహ్నం 12.15 ని॥ బాబా సమాధి అవుతున్నారని స్థానిక దిన పత్రికలు ముందుగానే విస్తృత ప్రచారం యిచ్చాయి.

దాంతో దగ్గర్లోని ప్రజలు సయితం తండోపతండాలుగా బాబా సమాధి ప్రాంగణానికి విచ్చేసారు.

మహ్మద్ మస్తుని కూడా బాబా దర్శనార్థం పాద్రి – సిద్దూలు స్వయంగా తీసుకొచ్చి– అవతారుని దర్శనం యిప్పించి, తిరిగి ఆయన ఉండే గదికి తీసుకెళ్ళారు. సరిగ్గా మ॥ 12 గం హరికెన్‌మోర్ పర్వద్విగార్, పశ్చాత్తాప ప్రార్థనలను తన సహజ ధోరణిలో ఉద్వేగంగా– బిగ్గరగా చదివారు. మ॥ 12.15 ని॥ బాబా సమాధి కార్యక్రమం ప్రారంభించారు. అందరికీ అవతారుని సమాధిపై **‘మృత్తిక’** చల్లే అవకాశం కల్పించారు. అనంతరం అవతారుని భౌతిక దర్శనభాగ్యం సా॥ 5 గంటలకు పూర్తిగా దూరమయింది. ఏడు రంగుల అవతారుని పతాకంతో బాబా సమాధి చేసిన ప్రాంతాన్ని కప్పారు. అనంతరం, బాబా స్త్రీ మండలి పుష్పగుచ్ఛాలు వుంచారు.

ఆ పిదప బరువైన హృదయాలతో బాబా ప్రేమికులు మెహెరాబాద్ నుంచి తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళారు. నాటినుండీ ప్రతి ఏటా జనవరి 31న అవతారుని అమరతిథి బాబా ప్రేమికులు ఘనంగా జరుపుకుంటున్నారు. పవిత్ర అమరతిథిలో పాల్గొనేందుకు వేలాది బాబా ప్రేమికులు మెహెరాబాద్‌కు తరలి వెళ్తున్నారు.

అలా మెహెరాబాద్‌కు వెళ్ళిన వారందరికీ ఒక ముఖ్యమైన సూచన– మెహెరాబాద్‌లో బాబా సమాధిని దర్శించుకుని మెహెర్‌బాబాని మనస్సునిండా నింపుకుని నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళవల్సింది.

ఇది అవతార్ మెహెర్‌బాబా తన ప్రేమికులకిచ్చిన ఆదేశం!!

# వివాహం

శ్రీ నాగవెంకట సత్యకామేశ్వరరావు, శ్రీమతి సీతా అనసూయ గార్ల ఏకైక కుమార్తె చి॥ల॥సౌ॥ రత్నసౌజన్య వివాహము చి॥ అజయ్ కుమార్ తో శ్రీ వాసవీ శాంతిధామ్ కళ్యాణ మండపము, పెనుగొండ, పశ్చిమగోదావరి జిల్లాలో 04.12.2011, ఆదివారం రాత్రి గం॥ 1.46 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

# అమరతిథిలో బాబా ప్రసాదం

అవతారుని అమరతిథికి మెహెరాబాద్‌కు విచ్చేసే బాబా ప్రేమికులు సుమారు వెయ్యిమందికి పైగా, 2012 జనవరి 31వ మధ్యాహ్నం అలాగే రాత్రిపూట గత ఏడాది మాదిరిగానే బాబా ప్రసాదంగా భోజనం ఏర్పాట్లు బాబా ప్రేమికులు శ్రీ ఖిలాస్‌పూర్ రామారావు గారి ఇంటి సమీపంలో చేశామని వారి కుటుంబీకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## 14 వేల మందికి బాబా ప్రసాదం..

తెట్టెకుంట బాబా సెంటర్ ప్రేమికులు శ్రీ దుగ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో అమరతిథి రోజున 14 వేల మందికి ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజనం ఉచితంగా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆంధ్రా రెస్ట్ హౌస్ సమీపంలోని న్యూ సైట్‌లో ఈ ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు.

# చల్లపల్లిలో అవతార్ మెహెర్‌బాబా స్ట్రీట్ ప్రారంభం

06.11.2011 ఆదివారం ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు నగర సంకీర్తన శ్రీ కనికిశెట్టి సత్యన్నారాయణ గారిచే అత్యంత వైభవంగా జరుపబడినది. మా సెంటరు ఉపాధ్యక్షులు విన్నకోట సూర్య ప్రకాశరావు, బొమ్మిశెట్టి ఆత్మపరబ్రహ్మంగార్లు వుంటున్న వారి వీధికి స్థానిక పంచాయతీ వారి ఆమోదంతో అవతార్ మెహెర్‌బాబా బజారుగా పేరు పెట్టుటకు ఆమోదించడమైంది. ఈ సందర్భంగా క్రొత్తగా బోర్డు వ్రాయించి నగర సంకీర్తనలతో ఊరేగింపుగా వెళ్ళి బాబా ప్రేమికులందరి పక్షాన సెంటర్ అధ్యక్షులు శ్రీ చుండూరు నాగేశ్వరరావు ఈ నూతన వీధిని అవిష్కరించారు. చల్లపల్లి బాబా సెంటర్ ప్రేమికులందరూ ఇదొక చారిత్రాత్మక ఘట్టంగా భావించారు.

# అద్దంకిలో సహవాస్

ప్రకాశం జిల్లా అద్దంకిలో శ్రీ పద్మనాభ రెడ్డి (92471 45095) బాబా సహవాస్ ఉ. 6 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్థానిక గీతా మందిర్‌లో ఏర్పాటు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.





# తణుకు



తణుకు పట్టణములోని బొమ్మల వీధిలో శ్రీ పి.వి.ఎస్.ఎన్. శర్మవారి ఆధ్వర్యంలో 21.11.2011న బాబా సహవాస్ కార్యక్రమం ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమములో తణుకు శాసనసభ్యులు డా॥ కారుమూరి వెంకట నాగేశ్వరరావుగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీ పి.వి.ఎస్.ఎన్. శర్మ ప్రచురించిన 'అవతార్ మెహెర్‌బాబా వారి జీవిత చరిత్ర, సందేశాలు, చాలీసా, ప్రార్ధనలు మరియు హారతులు' అను పుస్తకమును శాసనసభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తాడేపల్లిగూడెం బాబా సెంటరు అధ్యక్షులు డా॥ వై. విజయసారథి అధ్యక్షత వహించారు. జిల్లాలోని వివిధ బాబా కేంద్రముల నుండి బాబా ప్రేమికులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం

అవతార్ మెహెర్‌బాబా శ్రీకాకుళం కేంద్రం ఆధ్వర్యంలో 06.11.2010 ఆదివారం మెహెర్ మహిళా ప్రేమిక సహవాస్, మెహెర్ దర్బార్‌లో నిర్వహించడమైనది. శ్రీమతి మెహెర్‌భాను, హైదరాబాద్, శ్రీమతి మెహెర్‌వాణి, కటక్ పాల్గొని బాబా జీవిత విశేషములపై ప్రసంగించారు. శ్రీమతి వి. రమణమ్మ సహవాస్ నిర్వహణ నిర్వహింపబడినది. శ్రీకాకుళం కేంద్ర ప్రేమికురాలు ముఖ్య కార్యకర్త శ్రీమతి మండవిల్లి ప్రభావతి 07.11.2011 సోమవారం మధ్యాహ్నం 1.00 గం॥ సమయంలో ఆమదాలవలస రైల్వే స్టేషన్ వద్ద రైలు ప్రమాదానికి గురియై అచ్చటనే బాబాలో ఐక్యమైరి అని తెలుపుటకు చాలా చింతించుచున్నాము. ఈమె బాబా కార్యకర్తగా, శ్రీకాకుళం కేంద్రానికి ఎనలేని సేవలు అందించి అనేక మంది క్రొత్త ప్రేమికులను బాబా కార్యక్రమంలో పాల్గొన్నట్లు చేసిరి. ముందురోజు జరిగిన మహిళా సహవాస్‌లో కార్యకర్తగా అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నెరవేరుటకు ఎంతో సహకరించిరి. అటువంటి వ్యక్తి లేని లోటు తీర్చలేనిది. ఆమె చనిపోయిన 3వ రోజున వారి గృహంలో బాబా సంకీర్తన చేసి మౌనం పాటించినాము. బాబా ప్రేమలో ఆమె కడు ధన్యజీవి.

-పి.వి. రంగప్రసాదరావు




### నమే భక్త ప్రణశ్యతి

# బాబా సెంటర్లకు

అవతార్ మెహెర్‌బాబా మండలి సభ్యులు, మరి ఇతర బాబా ప్రేమికులు అవతారునికి ఏ విధంగా అంకితమయ్యారో తెలియజేసే పలు వాస్తవ జీవన రేఖా చిత్రాల గ్రంథం - **నమే భక్త ప్రణశ్యతి** ప్రతి బాబా ప్రేమికుడు తప్పక చదివితీరాలన్నది పలువురి పాఠకుల అభిప్రాయం. ఇదిఇలావుండగా, బాబా ప్రేమికులు శ్రీ ఏ. రాజగోపాల్, బెంగళూరు ఈ పుస్తకాన్ని తెలుగు ప్రాంతంలోని అన్ని బాబా సెంటర్లకు ఒక్కొక్క కాపీ చొప్పున తాము నిర్వహించే డివైన్ లా ఫౌండేషన్, బెంగళూరు తరపున ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

**మెహెర్ ప్రభు** ...అలాగే, బాబా ఆదేశాల మేరకు భావూజీ రాసిన మెహెర్ ప్రభు తెలుగు అనువాద గ్రంథాలు సంపుటి 1 & 2 లను శ్రీమతి దశిక నిర్మలాదేవి తెలుగునాట గల అన్ని బాబా సెంటర్లకూ ఉచితంగా అందజేస్తామని ప్రకటించారు.

కాగా, తెలుగునాట గల జిల్లా కేంద్రాలలోని బాబా సెంటర్ నిర్వహకులలో ఒకరు, తమ జిల్లాల్లో గల అన్ని సెంటర్లకు ఈ పుస్తకాలు అందజేసే బాధ్యత చేపట్టేందుకు అంగీకారం తెలిపిన వారికి తగిన పుస్తకాలు పార్శిల్ లేదా కొరియర్ ద్వారా పంపే ఏర్పాటు చేయగలము. స్థానిక సెంటర్‌లో చర్చించి ఆసక్తి గల బాబా ప్రేమికులు కేరాఫ్ మెహెర్‌బాబా పత్రిక చిరునామాకు (ఫోన్. 9959553218) ఒక లేఖ పంపవల్సిందిగా మనవి.

## ఏలూరులో ...

ఏలూరులోని స్థానిక బాబా సెంటర్ 59వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక బాబా సహవాస్ కార్యక్రమం డిశంబరు 25న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 దాకా ఏర్పాటు చేసినట్లు బాబా ప్రేమికులు ఆహ్వానం పంపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి బాలగోపాల గోవిందమ్మ, శ్రీ కే. హెచ్.కె. ప్రసాద్, శ్రీ పసుమర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొంటున్నారని తెలిపారు.





# అమరతిథి - ఆంధ్రా గెస్టుహౌస్

43వ అమరతిథికి విచ్చేసే బాబా ప్రేమికుల సౌకర్యార్థం ఆంధ్రా గెస్టుహౌసులో సుమారు 250 మందికి భోజన బస ఏర్పాట్లు చేశామని, ముఖ్యంగా వయస్సు రీత్యా వృద్ధులకు, జీవిత సభ్యులకు బస ఏర్పాటు కేటాయింపులో అధిక ప్రాధాన్యం ఇవ్వడమౌతుందని, కార్యదర్శి శ్రీ వై.ఎస్. రావు ఒక ప్రకటనలో తెలిపారు.

అతిథి గృహంలో బస కోరువారు తమ వివరాలు 2011 డిసెంబరు 31 లోగా తమకు అందేలాగా పంపవలెనని కార్యదర్శి కోరుతున్నారు. **అదనపు మంచాలు**-అతిథి గృహంలోని మొదటి అంతస్థులోని 40 మంచాలు ఏర్పాటుచేయడానికి వీలుంది. తద్వారా క్రింద పడుకోలేని అనారోగ్యంతో బాధపడేవారికి తగిన మంచం,పరుపు ఏర్పాటుచేసే అవకాశం వుంది. ఇందుకోసం సుమారు ఒక లక్ష రూపాయలు ఖర్చుకాగలదని అంచనా. ఈ విషయమై బాబా ప్రేమికులు ఒక్కొక్కరు రు. 1000/- చొప్పున కనీసం 100 మంది విరాళాలుగా అందజేసి మంచాలు కొనుగోలులో సహాయమందించాలని కార్యదర్శి కోరుతున్నారు.

**రెండవ అంతస్తులో 6 కాటేజీలు:**

అతిథి గృహం రెండవ అంతస్తులో నిర్మించ ప్రతిపాదించిన ఆరు కాటేజీలుకు గాను 4 కాటేజీలు ఇప్పటికే రిజర్వు అయినాయని, (ఒక్కొక్కటి రూ. 3.5 లక్షలు) ఆసక్తిగలవారు తమ నిర్ణయాన్ని **త్వరలో శ్రీ వై.ఎస్. రావు 09848111671 / 09011751910 లకు సంప్రదించగలరు. ఆన్‌లైన్‌లో విరాళములు పంపుటకు SBI, VRDE, ARAMGOAM BRANCH, A/C NO. 31057241962, IFS NO. 001071** కు పంపగలరు.

## వెబ్‌సైట్

## www.srimeherbaba.com

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 20 తేదీలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. అలాగే అదే రోజున పత్రికను వెబ్‌సైట్ www.srimeherbaba.com **సందర్శించగలరు. పత్రిక ఆలస్యమైతే శ్రీ యన్. మహేశ్వర్‌రావు 040- 27964050, 9441218841,** హైదరాబాద్‌ను సంప్రదించగలరు.

**మీ వార్షిక, జీవితసభ్యత్వం సక్రమంగా చెల్లించి సహకరించగలరు.**

మెహెర్‌బాబా డిసెంబర్ 2011



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

బాబా ఎంతో ఓపికగా వున్నారు. సాయంత్రం మాత్రం పిల్లల్ని బయటకి వెళ్ళిరమ్మన్నారు. కాసేపు నడిచి రండి అన్నారు. నడుస్తున్నంతసేపూ నోటికి తాళంవేసుకోండి ఎవరూ మాట్లాడకూడదు తిరిగి వచ్చాకే నోరువిప్పాలి అన్నారు. పిల్లలు సరేనంటూ తల వూపారు. వాళ్ళు తిరిగి వచ్చాక రిక్షాలో తిరిగొద్దామా అన్నారు. ఎనిమిది మంది పిల్లలని రిక్షా లాగమన్నారు మేము రడీ అన్నారు వాళ్ళు. వెంటనే కోటువేసుకువచ్చారు. ముతక వూలు కోటు అది. బాబావారు రిక్షాలో కూర్చోగానే ఎనిమిదిమందీ లాగుతూ ఆశ్రమంతా తిప్పారు.

రాత్రి ఆరతి సమయంలో బాబావారు దిగాలుగా కనిపించారు. అలసిపోయినట్లున్నారు. బాబాను చూస్తూనే, తుకారాం కాంబ్లేకి దు:ఖం పొంగిపోయింది. ఏమయింది? ఎందుకు ఏడుస్తున్నావు? అని అడిగారు బాబా! నువ్వు మా అందరికోసం కష్టపడుతున్నావ్, బాధపడుతున్నావ్. నువ్వు కష్టపడటం నేను చూడలేను, నీ కష్టమంతా నాకిచ్చేయి. ఇంవేమీ నాకువద్దు. నీవు పడుతున్న కష్టం చూస్తూ నేను బ్రతకలేను. నా ఈ కోర్కె కాదనకు బాబా అన్నాడు ఆ చిన్నారి.

బాబావారి జవాబు ఎప్పటిలా సంజ్ఞల ద్వారానే వచ్చింది. నీకోర్కె తీరదని స్పష్టంచేశారు. నాబాధని నీకెలా ఇస్తాను. ఇది ఎవ్వరికీ ఇచ్చేదికాదు, నేనే అనుభవించాలి అని వివరించారు. బాబావారి సంజ్ఞలు విలక్షణమైనవైనా, అవి ఇట్టే అర్ధమయ్యాయి తుకారామ్‌కి. నాకోర్కె తీరదన్న మాట. అయ్యో ఎలాగ అనుకొంటూ బోరుమన్నాడు. బాబా ఓదార్చారు. బెంగపడకు, రెండురోజులు ఓపికపట్టు నీకు మామూలు అవుతుంది అని నచ్చచెప్పారు.

సెప్టెంబరు 16న బాబావారు పాలు తాగాల్సిందేనని పిల్లలు పట్టుపట్టారు. సరే మీ ఇష్టం అన్నారు బాబా. కాసిని పాలు త్రాగారు. హమ్మయ్య బాబాకి కాస్తంత శక్తి వస్తుందని పిల్లలు సంతోషించారు. ఆవేళ బాబావారి తండ్రి షెరియార్ టోకాకి వచ్చారు. పాద్రి నాలుగురోజుల క్రిందట బొంబాయి వెళ్ళాడు. టోకాకి వాపసు పోతున్నానని అతను చెప్పగానే, నేను నీతో వస్తానని ఆ పెద్దాయన వచ్చారన్నమాట. ఉపవాసంతో చిక్కిన కొడుకుని చూడగానే మనస్సు చివుక్కుమంది. అయ్యో అనిపించింది. ఇంతలో



ఎప్పుడో అశరీరవాణి చెప్పిన మాట గుర్తుకువచ్చింది. అవును నాకొడుకు మామూలు మనిషి కాదు. భగవత్ స్వరూపుడు. అతని ఉపవాసం, ఏకాంతవాసం లోకకళ్యాణం కోసమే అనిపించింది. అంతే హాయిగా నిద్రపట్టింది ఆ రాత్రి ఉదయాన్నే వెనక్కి తిరిగాడు. చిన్న కొడుకు జాల్ వస్తానన్నాడు. సరేనన్నాడు తండ్రి. పాద్రి కూడా వీళ్ళతోటే బస్సు ఎక్కాడు.

టోకా గ్రామపెద్ద బాబా దర్శనానికి వచ్చాడు. వర్షాలు లేవు బాబా మా పూర్వీకులు పూజించిన దేవుళ్ళు, అమ్మవార్ల పూజలు చేశాము. మా శక్తిమేరకి ఏలోపం లేకుండా పూజలుచేశాము. కానీ ఒక్క చుక్కకూడా వర్షం పడలేదు. మాకు నువ్వే దారిచూపాలి బాబా అన్నాడు. 'దాన్దేముంది వర్షాలు పడతాయిలే' అని బాబా అభయంపలికారు. పాద్రీ బస్సుఎక్కిన కాసేపటికి వర్షం పట్టుకుంది. అలా మొదలైన వర్షం నాలుగురోజులు పడుతూనేవుంది. ఆశ్రమం, స్త్రీ నివాసం జలమయ మయినాయి. స్త్రీ నివాసంలో అందరూ బక్కెట్లతో నీళ్ళుతోడి బయటకి పోస్తున్నారు. బాబావారక్కడికి వెళ్ళారు. వెంటనే గుమ్మంలోన్చి నీళ్ళు లోపలికిరాకుండ మట్టిపోశారు, నీళ్ళకి అడ్డుకట్ట పడింది. వర్షం జోరుగా పడుతూనేవుంది. నది పొంగిపొర్లింది. టోకాకి ముప్పు తప్పదనిపించింది. అసలు అహమ్మద్ నగర్ జిల్లానే మునిగిపోతుందేమోనన్న భయంపట్టుకొంది. వెంటనే గ్రామస్తులు బాబావారి దగ్గరకి పరుగున వచ్చారు. 'బాబా మీరే మమ్మల్ని కాపాడాలి' అని ప్రార్ధించారు. బాబావారు అభయం చెప్పారు. భయపడకండి వాన బీభత్సం తగ్గిపోతుందని ధైర్యం పలికారు. ఇంత వర్షం ఎప్పుడూ పడలేదు. టోకా చెట్టుప్రక్కల రోడ్లు మూసుకుపోయాయి. ట్రాఫిక్ స్తంభించింది. ప్రవరా నది పురవళ్ళు పరవళ్ళు త్రొక్కింది. టోకాలోకీ నీళ్ళు బాగావచ్చాయి. ఎన్నో ఇళ్ళు కూలిపోయి, వరదల్లో చిక్కుకొని చాలామంది చనిపోయారు.

సెప్టెంబరు 20వ తేదీ రాత్రి వమన్ సుబ్నిస్‌కీ, ఫ్లీడర్‌కి బాబా కబురుపెట్టారు. వారిద్దరూ రాగానే, వర్షం తగ్గాలని ప్రార్ధన చేయమన్నారు. అర్ధరాత్రిదాటాక అంటే రెండుగంటల సమయంలో బాబావారు ప్రవరా నదివొడ్డుకి నడిచారు. వెంట మండలివారు కొందరు కదిలారు. నది ఒడ్డుని చేరుతూనే, బాబావారు చతికిలపడ్డారు. నీళ్ళలోకి కాళ్ళుపెట్టి కూర్చొన్నారు. అంతే వర్షం తగ్గుముఖం పట్టింది. వరద తీవ్రత తగ్గింది. టోకాకు

ప్రమాదం తప్పింది. గ్రామస్థులు హమ్మయ్య అని వూపిరితీసుకున్నారు. టోకా ఆశ్రమంలో ఒక్క మెహెర్ మంజిల్ ఒక్కటే, పక్కాగా కట్టిన ఇల్లు. మిగిలినవన్నీ తడికల పాకలే. మంజిల్ బాబావారి కోసం కట్టారు. ఇక్కడే ప్రేమాశ్రమం పిల్లలకి బస కల్పించారు. ఏడు చదరపు అడుగులది బాబావారి గది. పిల్లల కోసం మొత్తం 32 గదులున్నాయి. ఈ గదులు ఒక్కొక్కటీ ఏడు అడుగుల పొడవు, నాలుగు అడుగుల వెడల్పు. ప్రేమాశ్రమంలో మొత్తం 32 మంది పిల్లలున్నారు. కాబట్టి తలా ఒక గదిని కేటాయించారు పిల్లలకి.

టోకా మెహెర్ మంజిల్‌లో గృహ ప్రవేశం సెప్టెంబరు 21వ తేదీన జరిగింది. పిల్లలు తమ కొత్త గదుల్లోకి 23వ తేదీన మారారు.

గృహ ప్రవేశం నాడు పిల్లలు బాబావారికి అభ్యంగ స్నానం చేయించారు. అందరు పిల్లలకీ ఈ అదృష్టం దొరకలేదనుకోండి. కొంతమందికి ఆ భాగ్యం దక్కింది. ఆవాళ్టికి బాబావారు స్నానం చేసి 18 రోజులయింది. ఇన్ని రోజులు బాబావారు ఒక్కటే సాద్రా వేసుకొన్నారు. ఈవాళ స్నానం చేశాక మాత్రం సాద్రా మార్చారు. బాబావారి నగుమోము దేదీవ్య మానంగా వెలిగి పోయిందీవాళ. మండలివారు, పిల్లలు, ప్రేమికులు బాబావారిని పూలతో ముంచెత్తారు. భక్తితో నమస్కరించారు. దేవ దేవుడిని స్తుతిస్తూ భజనలు చేశారు. నామ సంకీర్తన చేశారు. దారా వంటి వారు బాబావారి దివ్యత్వం గురించి మాట్లాడారు. అందరికీ బాబావారు ప్రసాదం పంచిపెట్టారు. నాటి మధుర క్షణాలు ఫోటోల్లో నిక్షిప్తమయినాయి.

22వ తేదీన, బాబావారి టేబుల్ – క్యాబిన్‌ను కొత్త మంజిల్‌కి మార్చారు. అందులో కూర్చొనే మెహెర్‌బాబావారు తమ రహస్య గ్రంధ రచన చేస్తున్నది. మరి అందుకనే ఆ టేబుల్ – క్యాబిన్ గదిని బాబావారి దగ్గరకి తేవాల్సివచ్చింది.

23వ తేదీన ప్రేమాశ్రమం పిల్లలు కొత్త గదుల్లోకి మారారని చెప్పుకున్నాము కదా. బాబావారికి అతి దగ్గరగా వుండటం కంటే వాళ్ళకి కావాల్సింది ఏముంది కనుక. వాళ్ళ ఆనందానికి అవధులు లేవు. వాళ్ళ ఆనందం చూసి బాబావారు ఒక మాట శెలవిచ్చారు. 'నా పని ఇక్కడ లింకులు పెట్టడమే' అన్నారు. లింకులు అంటే నలుగురినీ దగ్గరకు తేవడం, అనుసంధానం ఏర్పరచటం ఎవరిని దగ్గరకి తీసుకువస్తారు, ఎవరెవరిని గొలుసులో లింకుల మాదిరిగా మారుస్తారు. ఈ వివరాలు బాబావారు శెలవీయలేదు. కాబట్టి ఈ లింకుల వైనం మనకి అంతుచిక్కని చిదంబర రహస్యమే. బహుశా తమ విశ్వ కార్యక్రమం గురించి బాబావారు ప్రస్తావిస్తున్నారనుకోవాలి. విశ్వ కార్యక్రమం ఎందరినో అనుసంధానించాలి కదా. ఈ అనుసంధాన ప్రక్రియలో ప్రేమాశ్రమం పిల్లలకి కూడా కాస్తంత చోటు వుంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

టోకా ఆశ్రమంలో అందరూ చాలా నిష్టగా వుండాలి. నిబద్ధతని పాటించాలి. ఆశ్రమ





నిబంధనలను పెడచెవిని పెట్టే ప్రసక్తి లేదు. ఆశ్రమ నియమాలు నచ్చుటం, నచ్చకపోవటం అన్న ప్రశ్నలేదు. ఇక్కడున్న ప్రతివారు బాబావారి ఆదేశాలని పాటించి తీరాల్సిందే. లేనిపక్షంలో గులాబ్‌షాకి పట్టిన గతే పడుతుంది. ఆశ్రమ నియమాలు అతనికి పడలేదు. వెంటనే పంపేశారు.

మండలి వారిపై కొన్ని ఆంక్షలున్నాయి. వాళ్ళు ఎవరూ ప్రేమాశ్రమం పిల్లలతో మాట్లాడకూడదు. ఒకవేళ వాళ్ళు ఎదురుపడితే, తల వంచుకొని ప్రక్కకు తప్పుకోవాలి. వాళ్ళ కళ్ళ బడకుండా వెళ్ళిపోవాలి. ఇలా ఎందుకు చేయాలి? మండలి వారు ఏమైనా తప్పుచేశారనా?, తప్పు చేస్తారనా? ఈ నియమం ఎందుకు పెట్టారంటే పొరపాటున కూడా ప్రేమాశ్రమం పిల్లలతో వాళ్ళు మాట్లాడకూడదని. పిల్లలు ఎదురుపడితే చిరునవ్వుతో పలకరించటం, ఉభయ కుశలోపరి అడగటం పెద్దవాళ్ళు ఎవరైనా చేస్తారు. మరి మండలి వారు వయస్సులో కొంచెం పెద్ద వాళ్ళే కదా. మండలి వారిపై మరో ఆంక్ష పెట్టారు బాబా. అది ఏమిటీ అంటే, పొరపాటున కూడా మండలివారు మెహెర్ మంజిల్‌లోకి అడుగు పెట్టకూడదు. ఒకవేళ ఎవరైనా లోపలికి వస్తూ బాబా కళ్ళ పడితే, ఇంకేముంది మొహం వాచేలా చివాట్లు పడేవి. ఎందుకు వచ్చారు లోపలికి, ఏముంది ఇక్కడ చోద్యం చూడ్డానికి. పొండి వెనక్కి పొండి అని బాబావారు గదమాయించేవారు.

ఒకరోజు ఛాన్జీ నదిలోకి వెళ్ళారు స్నానం చేద్దామని, ఈత రాదు ఈ పెద్ద మనిషికి. వర్షాలు తగ్గుముఖం పట్టాయికానీ, వరద ప్రమాదం ఇంకా పొంచి వుంది. స్నాన ఘట్టం చేరాక ఆఖరి మెట్టుపైన కూర్చొని, నీళ్ళలో కాళ్ళు పెట్టాడు. ఇహ ఒంటి మీదకి నీళ్ళు పోసుకోవాలి. అంటే బుడుంగున ఒకసారి మునిగితే చాలనుకొన్నాడు. నీళ్ళలో కూర్చొన్నాడు. అంతే నదిలో నీటి మట్టం ఒక్కసారిగా పెరిగింది. మునిగిపోయాడు. నీళ్ళల్లో కొట్టుకుపోతున్నానన్న భయం పట్టుకుంది. బాబా, నన్ను కాపాడవయ్యా అంటూ అలనాటి గజేంద్రుడిలా ప్రభువుకి మొర పెట్టాడు. వెంటనే రెండు చేతులు తనని పట్టుకున్నట్లు బయటకి లాగుతున్నట్లు అనిపించింది. ఆ చేతులు బాబావారి చేతుల్లా వున్నాయి. స్పృహ తప్పింది. కళ్ళు తెరిచేసరికి ఒడ్డున వున్నాడు. స్పృహ పూర్తిగా వచ్చాక, బాబావారి దగ్గరకి పరుగున వచ్చాడు. ధన్యోస్మి! బాబా! నేను ఎంతో అదృష్టవంతుడిని. మీరు మళ్ళా నన్ను కాపాడారు అని ఛాన్జీ అంటుంటే ఇదేమీ నాకు తెలియదనట్లు మొహం పెట్టారు బాబా. సర్వాంతర్యామికి తెలియకుండా చీమ అయినా కుట్టదని అంటారు. జగన్నాధుడికి తన భక్తులను ఎలా ఆదుకోవాలో ఎప్పుడు ఆదుకోవాలో వెన్నతో పెట్టిన విద్య. అయితే ఇదంతా నమ్మ సత్యం కాదు. మీ ప్రేమ ఫలితమే అంటాడు పరమాత్ముడు. అదీ నిజమే కదా. ప్రేమ లేకపోతే, పరబ్రహ్మ మనకి అందదు. అలా అని భగవంతుడికి మనం పట్టమని కాదు. భగవంతుడు మన గురించీ పట్టించుకొంటున్నాడన్న భావన మనకి ప్రేమవల్లే కలుగుతుంది. ఏది ఏమయినా ఒక్కటి మాత్రం కాదనలేము. బాబా

వారెప్పుడూ తాము మహత్యాలు చేస్తామనీ మనల్ని మెప్పిస్తామనీ అనలేదు. పైపెచ్చు నేను మహత్యాలు, గిరిడీలు చేయనని స్పష్టంగా చెప్పారు. (బాబావారి దగ్గర వుండే ఆత్మలు, బాబావారి మెప్పు పొందడానికి ప్రేమికుల కోర్కెలు తీరుస్తాయని అంటారు. ఈ ప్రకారంగా చూసినా, చేయను మహత్యాలు చేయనన్న బాబావారి మాట అక్షర సత్యమే – అనువాదకుడు).

ప్రేమాశ్రమం పిల్లలతో అబ్దుల్లా పక్రవాన్ కలవటం లేదు. తానూ వాళ్ళల్లో ఒక్కడైనా ఎక్కువగా వాళ్ళకి దూరంగా, ఒంటరిగా వుంటున్నాడు. అతని ధ్యాస అంతా ప్రభువు పైనే. అందుకనే నిద్ర లేచింది మొదలు పడుకొనే వరకు సాధ్యమైనంతసేపు బాబావారికి దగ్గరగా వుంటున్నాడు. ఎప్పుడైనా మిగిలిన పిల్లలని కలిస్తే, ఓ మాట మరచిపోకుండా చెప్తున్నాడు. విధేయత నేర్చుకోండి. మెహెర్ ప్రభువుకి పూర్తిగా విధేయులుగా వుండండి అని పదే పదే అంటున్నాడు.

సెప్టెంబరు 23వ తేదీన కూడా ఇదే సలహా ఇచ్చాడు. ప్రేమాశ్రమం పిల్లలు కొంతమంది తారస పడితే. మెహెర్‌బాబా వారి ఆజ్ఞ తుచ తప్పకుండా పాటించండి. నూటికి నూరుపాళ్ళు విధేయులుగా వుంటేనే మెహెర్‌బాబా వారెవరో మీకు తెలుస్తుంది. బాబావారి దివ్యత్వం మీకు విదితమవుతుంది. బాబావారి మాటలని శ్రద్ధగా వినండి, అలక్ష్యం చేయకండి అప్పుడే జన్మ సార్ధకమవుతుంది. నిజం చెప్పనా! ఇప్పుడు మనకెవ్వరికీ మెహెర్‌బాబా వారి నిజరూపం తెలియదు. అందుకనే మళ్ళా మళ్ళా చెప్తున్నాను. బాబావారి పట్ల ప్రేమ, విధేయత అవసరం. మరచిపోకండి అని ఓ చిన్నారి మిగిలిన చిన్నారులకి చెప్తుంటే వినేవాళ్ళకి 'ఔరా! అబ్దుల్లా పక్రవాన్ ఎంతగా ఎదిగాడు' అనిపిస్తుంది. మీకు గుర్తుందా పాఠకమహాశయా, నాలుగు నెలల క్రిందటి మాట. అంటే మే నెలలో జరిగిన సంఘటన. బాబావారి దయవల్ల ఈ మేలిమి బంగారం ఆరవ భూమికకి ఎదిగాడు. అక్కడి చైతన్య స్థితిని అనుభవించాడు. ఛోటా బాబా అన్న ముద్దు పేరుని సార్థకం చేసుకొన్నాడు. పెద్ద అయ్యాక, స్వదేశమయిన ఇరాన్‌లో మానవాళికి తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి. సుమారు 27 ఏళ్ళు రెడ్ క్రాస్ సంస్థకి పనిచేశాడు. ఒక్కపైసా జీతం తీసుకోలేదు.

సరే మళ్ళీ టోకా కథలోకి వస్తే, సెప్టెంబరు 25వ తేదీకి బాబావారి ఉపవాస దీక్ష పట్టి 16 రోజులయింది. ఆ వేళ బాబావారు ఏంచేశారు? మండలివారితో, ప్రేమాశ్రమం పిల్లలతో కలిసి క్రికెట్టు ఆడారు. బాబావారితో క్రికెట్టు ఆడటం అంటే ఆషామాషీ పనికాదు. క్రికెట్టు ఆట నియమాలని వారు పాటించరని కాదు. నియమపాలన చేస్తునే, తమదైన శైలిలో బ్యాటింగ్, బౌలింగ్ చేయిస్తారు. వీళ్ళది ఫలానా టీమ్ అని ముందు చెప్తారు. రెండు టీమ్‌లు రెడీ అవుతాయి. ఏ టీమ్‌లో ఎవరు ఆడతారో ఎంతసేపు ఆ టీమ్ కోసం ఆడతారో ఎవరికీ తెలియదు.





సెప్టెంబరు 25 నాటి బౌలింగ్ సంగతి తీసుకోండి. బౌలింగ్ చేయవలసిన వంతు ఛాన్జీ గారిది. అబ్బే నువ్వు కాదు, పెండూ బౌలింగ్ చేస్తాడు బంతిని అతగాడికి ఇవ్వు అన్నారు బాబావారు. ఛాన్జీ చెప్పినట్లే చేశాడు. అదీ అతని విధేయత. ఛాన్జీనే కాదు మండలివారందరూ ఎప్పుడూ బాబావారిని ఎందుకు, ఏమిటి అని ప్రశ్నించి ఎరుగరు. ప్రభువు ఏంచేయమంటే ఆ పనిని మహద్భాగ్యం అంటూ భక్తితో, వినమ్రతతో, శ్రద్ధతో చేసేవారు. తమ విధేయతని ప్రకటించేవారు. అయినా సరే ఎప్పటికప్పుడు వాళ్ళకి పరీక్షలు పెట్టడం, వాళ్ళని కళ్ళ నీళ్ళ పర్యంతం చేయడం బాబావారి అలవాటు. అలా ఎందుకు చేసేవారు? ఈ ప్రశ్నకి జవాబు ఇవ్వగలిగింది బాబావారు. మండలివారు ఫలానా కారణం వల్ల ఇలా చేయమని చెప్తున్నానని బాబావారన్న దాఖలా లేదు. ఇహ మండలివారి విషయానికి వస్తే, బాబావారు చెప్తున్న పనులు చేయడానికే సమయం సరిపోక తలమునకలవుతుంటే, బాబావారి ఆంతర్యం తెలుసుకొనే ఓపిక మాకు వుండేదికాదని ఏరుచ్ మహాశయుడు ఒకసారి అన్నాడు. అవతారుని దగ్గర వుండే వ్యక్తులు ధ్యానం, జపం చేయనక్కర్లేదు. ప్రభువు ఆదేశాలని తూచ తప్పకుండా పాటించడమే వాళ్ళకి ఆధ్యాత్మిక సాధన, శిక్షణ.

మెహెర్ మండలి జీవితాలు తరచి తరచి చూస్తే మనికి తెలిసే పరమ సత్యం ఇదే.

సరే, ఆనాటి, అంటే సెప్టెంబరు 25వ తేదీనాటి క్రికెట్టు ఆట విషయానికొస్తే, ఛాన్జీ బౌలింగ్ చేయబోతుంటే, అతడిని కాదని బాబావారు పెండూ చేత బౌలింగ్ చేయించారు. ఆ తర్వాత ఛాన్జీ చేతికి బంతి ఇచ్చి, నువ్వు చేయి ఇప్పుడు అన్నారు. ఛాన్జీ టీమ్ ఫీల్డింగ్ చేస్తున్నంతసేపూ ఏ ఇద్దరు – ముగ్గురుకో కాకుండా నలుగురు – ఐదుగురి చేతికి బంతిని ఇచ్చి ' ఊ....విసరండి. మీ సత్తా చూపండి' అన్నారు. బ్యాటింగ్‌కి వచ్చిన టీమ్‌లోనూ ఇంతే, ఇలాగే మార్పులు చేస్తూవచ్చారు. పాపం ఖాన్ సాహెబ్ ఎంత కష్టపడ్డారో ఆవేళ. ఆయన్ని రెండు టీమ్‌ల మధ్య బంతిని త్రిప్పినట్లు తిప్పారు. పెండూకీ ఈ తిప్పలు తప్పలేదు. రెండు టీమ్‌లలోనూ ఆడాడు.

ఇలా బాబావారెందుకు చేశారో, ఆట అయ్యాక చూచాయగా తెలిసింది. 'నేనీవాళ్ళ చాలా పెద్ద పని చేశాను' అన్నారు బాబా. నిజం చెప్తున్నా అన్నారు. చేసే ప్రతి పని వెనుక ఎంతో అర్థం దాగి వుంటుంది. అది మనికి అంతు చిక్కదు. బాబావారి ప్రతి మాట, ప్రతి కదలిక వారి విశ్వ కార్యక్రమాన్ని ప్రతిబింబిస్తాయి. క్రికెట్టు ఆట సంగతే తీసుకోండి. ఛాన్జీ, పెండూ, ఖాన్ సాహెబ్‌లని అటూ ఇటూ మార్చిన పద్ధతి మనకి నవ్వు తెప్పించవచ్చు. ఏదో సరదాకి చేసినట్లనిపించవచ్చు. కానీ, ఈ మార్పుల ద్వారా బాబావారు ఏదో ప్రధానమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ పని ఏమిటో బాబావారికే తెలుసు. మానవమాత్రులకి తెలీదు. తెలుసుకోవాలనుకుంటే, జనన మరణాలకి అతీతమై సర్వాంతర్యామిలో భాగమవ్వాలి. ఆ భాగ్యాన్ని నోచుకోవాలంటే, అవతారుని క్రీగంటి

చూపు మనపై పడాలి. ఆ మహద్భాగ్యం కోసం మనం ఎన్ని జన్మలెత్తాలో మనకి తెలీదు. తెలిసిన బాబావారు మౌనమూర్తి. ఇది సృష్టి విచిత్రాలని సర్దిపెట్టుకొందామా, లేక ఇదొక క్రికెట్ వినోదం బాబావారికి అని మనస్సు దిటవు చేసుకొందమా! ఇది పాఠకమహాశయులే నిర్ణయించాలి.

ఆ రోజున అంటే సెప్టెంబరు 25వ తేదీన మెహెర్జీ దిగాలుగా కనిపించాడు. దైన్యం మూర్తీభవించన వ్యక్తిలా వున్నాడు. కొందరి దృష్టిలో అయితే అతన్ని ఎవరైనా చిన్నచూపు చూశారా! నిష్ఠూరంగా ఏమన్నా అన్నారా? అతని మనస్సుని కలత బెట్టారా? ఇన్ని ప్రశ్నలు ఒక్కసారే గుప్పిస్తే ఎలా? బాబావారి దగ్గర నమ్మిన బంటులా వుంటూ, వారి అవసరాలని గమనిస్తున్నాడు మెహెర్జీ. కాబట్టి అతడిని ఎవరూ ఏమీ అనే ప్రసక్తిలేదు. ఈ ఈ దేవదేవుడి సేవకుడి దు:ఖానికి కారణం ఎవరూ అంటే, దేవదేవుడే. ఇహ నువ్వు నా కోసం పని చేయక్కర్లేదు. మిగతావారిలా నలుగురితో కలిసి వుండు అన్నారు బాబా. హతాశుడయ్యాడు బాబావారి మాటని జవదాటానా నేను? బాబావారికి కోపం తెప్పించానా నేను అని మధన పడ్డాడు. బాబావారి మాటలకీ, చేతలకీ అర్థాలు వేరని ఇందాకనే కదా అనుకొన్నాము. బాబావారి మాటలు, చేతలు మనకి అంతుబట్టవనీ, వాటి గురించి మనం బుర్ర పాడుచేసుకోకూడదనీ, మన ధర్మం బాబావారి ప్రేమలో మునిగి తేలడమేనని అనటం, అనుకోవటం చాలా తేలిక. ఈ సంగతి మెహెర్జీని చూస్తే ఇట్టే తేట తెల్లమవుతుంది. అందుకనే కాబోసు మెహెర్జీని నవ్వించడానికి బాబావారు ఎన్నో జోకులు వేశారు. నవ్వు పుట్టించే కథలని చెప్పారు. ఆ జోకులు, ఆ కథలు వింటుంటే పుట్టెడు దు:ఖంలోనూ నవ్వలేకుండా వుండలేకపోయాడు. అది ఏడుపుకాని నవ్వు. లేదు ఏడుపు కలిసిన నవ్వు. ఏది ఏమయితేనేం బాబావారు మెహెర్జీని నవ్వించారు. దు:ఖం వద్దు, సరదాగా వుండు అని చెప్పకుండా చెప్పారు. చూశారా! ప్రేమికుడు బాధపడుతుంటే నేను చూస్తూ వూరుకోలేను, నేను మీ చెంతన వుండగా దిగులు ఎందుకు, ఏడుపు ఎందుకు, సరదాగా వుండండి. హాయిగా నవ్వుకోండి. నా సేవలో తరించండి అని బాబావారు మెహెర్జీ కథ ద్వారా ప్రేమిక లోకానికి చెప్పారనవచ్చు.

మెహెర్జీ దిగులు కథకి అప్పుడే ముక్తాయింపు చెప్పకండి. ఈ సంఘటన జరిగిన మర్నాడు అంటే సెప్టెంబరు 26వ తేదీ రాత్రి, బాబావారు మెహెర్జీని పిలిచారు. ఈ నీ పిలుపు కోసమే నేను విలవిలలాడుతున్నానయ్యా స్వామి అనుకొంటూ మెహెర్జీ బాబా దగ్గరికి వెళ్ళాడు. వినమ్రంగా నిలబడ్డాడు. బాబావారి ప్రశ్నకి వులిక్కి పడ్డాడు. ఏమి కావాలో కోరుకో! కాదనకుండా ఇస్తానన్నారు. మూడు లోకాల్లో నీకు ఇష్టమైనది అడుగు. అది ఏదైనా సరే! మొహమాటపడకు. మనస్సున మాట చెప్పు. అడిగిన వెంటనే తీరుస్తాను అన్నారు బాబా.





బాబావారి దగ్గరకు చేరింది, బాబావారిని సేవిస్తున్నదీ ఏదో కోర్కెలు తీర్చుకుందామని కాదు కదా! అదే మాట మెహెర్జీ చెప్పాడు. నాకు ఏమీ వద్దన్నాడు. అయితే అంత సులువుగా బాబా వదులుతారా! ఎందుకయ్యా మొహమాటం. సిగ్గుపడకు. మనస్సులో మాట చెప్పేయి. నేను నీ కోరిక కాదనను. నాకు ఈ వేళ, ఈ రాత్రయితే సరదా సరదాగా వుంది. నువ్వు ఏది అడిగినా సరే వెంటనే ఇచ్చేయాలని వుంది. కానీ ఆలస్యమయితే అమృతం కూడా విషంగా మారుతుంది అని సామెత. ఈ సామెతని గుర్తు చేయలేదు కానీ, భలే తొందర పెట్టారు. వుక్కిరి బిక్కిరి చేశారు. మెహెర్జీ మహాశయుడు మనస్సులో మాట చెప్తున్నాను బాబా! మీ దగ్గర నాకు దాపరికమా ఏమన్నానా! నాకు ఏమీ వద్దు. మిమ్మల్ని సేవించే భాగ్యం చాలు నాకు అన్నాడు, ఈ మేలిమి వజ్రం. ఎన్ని జన్మ జన్మల సంబంధమో అవతారునితో ఈ జన్మలో మండలి సభ్యుడయ్యాడు. 'జన్మకిదే సద్బాట కైవల్య మొందే బాట' అనుకొన్నాడు. ఆ మాటే చెప్పాడు.

చిదానందుడు చిరు నవ్వులు చిందించాడు. మెహెర్జీ ఆంతర్యం వారికి తెలియకపోతే కదా! అందుకనే అతని దిగులు పోగొట్టారు. ఎప్పటిలా నా ఆర్డర్లీగానే వుండు అన్నారు. మెహెర్జీ మనస్సు ఆనందంతో గెంతులు వేసింది.

సైన్యంలో ప్రతి ఆఫీసరుకీ ఓ సిపాయిని ఇస్తారు. బూట్లు పాలిష్ చేయటం మొదలు, బట్టలు ఇస్త్రీ చేయటం వరకు అన్ని పనులు వాడివే. అధికారి కనుసన్నల్లో ఎప్పుడూ వుంటాడు.

పిలిస్తే పలికే భటుడీ సిపాయి. ఇతగాడిని సైనిక పరిభాషలో ఆర్డర్లీ అంటారు. తెలుగులో రామ బంటు అని చెప్పుకోవచ్చు. రామ బంటుని మించిన మరో ఉద్యోగం వుంటుందా! ఇదే నాకు చాలు అని తృప్తి పడ్డాడు మెహెర్జీ.

– సశేషం

## దాస్ బాబాలో ఐక్యం

మెదక్‌జిల్లా రామాయణంపేట సెంటర్ అధ్యక్షులు శ్రీ సి హెచ్. వి. దాస్, 16.11.2011న బాబాలో ఐక్యమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు.

## విరూపాక్షి బాబాలో ఐక్యం

అనంతపురం జిల్లా కేంద్రంలో డి పి ఆర్ ఓ కార్యాలయంలో పనిచేస్తూ, రిటైరయి, బాబానామ జపంతో గడుపుతున్న విరూపాక్షి స్వల్ప అస్వస్థతతో నిండు వయస్సులో బాబా నామజపం చేస్తుండగా ఆలకిస్తూ – అవతారునిలో లీనమయ్యారని వారి కుటుంబ సభ్యులు తెలిపారు.

# మెహెర్‌బాబాతో కృష్ణ నాయర్



**మూలం: Tears of Joy**
**శ్రీ అన్నా ఖండాలే, మెహెరాబాద్.**
**తెలుగు సేత: మల్లాది కృష్ణానంద్.**

1983 ప్రాంతంలో కృష్ణ నాయర్ కొంతకాలం మెహెరాబాద్‌లో డి-హాస్టలులో వున్నాడు. ఆ రోజుల్లో నేను (అన్నా ఖండాలే) కృష్ణ నాయర్ తీరిగ్గా వున్నప్పుడు, ముఖ్యంగా రాత్రిపూట ఆయనతో కూర్చుని బాబాతో ఆయన గడిపిన మధురక్షణాలు గురించి అడిగి తెలుసుకుని, అవన్నీ ఒక పుస్తకంలో రాసుకున్నాను.

పాఠకులందరికీ తెలుసు శ్రీ కృష్ణనాయర్ - మెహెర్‌బాబాకు నైట్ వాచ్‌మన్‌గా చాలా సంవత్సరాలు పనిచేశాడు. ఆ సమయంలో కృష్ణనాయర్ ఎన్నో అనుభవాలను మూటగట్టుకున్నాడు. ఆ అనుభవాలు - అనుభూతులు జరిగిన వైనం పూసగుచ్చినట్లు ఆయన చెబుతుంటే వినేవారికి ఆశ్చర్యంతో మేను పులకరిస్తుంది. మెహెర్‌బాబా స్వయంగా ఎంపిక చేసుకున్న ధన్యుడు - శ్రీ కృష్ణనాయర్.

ఇకపై కృష్ణనాయర్ మాటల్లోనే ఆనాడు జరిగిన విషయాలు,విశేషాలు పరిశీలించండి. ఈ విషయాలన్నింటినీ Tears of Joy అనే చిన్న పుస్తకంలో, ఇంగ్లీషులో శ్రీ అన్నా ఖండాలే గ్రంథస్తం చేశారు. ఈ గ్రంథంలో ముగ్గురు బాబా ప్రేమికులు 1) గుస్తాద్‌జీ, 2) ప్లీడర్, 3) కృష్ణనాయర్‌ల గురించి, సవివరంగా ప్రచురించారు. కాగా గత కొన్ని నెలలుగా 'ప్లీడర్' గురించిన సమాచారాన్ని ధారావాహిక సీరియల్‌గా ప్రచురించిన విషయం పాఠకులు గమనించే వుంటారు. ఇకపై 2011 డిసెంబరు సంచిక నుండి సీరియల్‌గా కృష్ణనాయర్‌కు సంబంధించిన విషయాలను, నాయర్ గారి మాటల్లోనే పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తున్నాం. దయచేసి పరిశీలించండి! స్పందించండి!!

శ్రీ అన్నా ఖండాలే బాబా ప్రేమికులందరికీ సుపరిచితులే!! మెహెరాబాద్‌లో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 7 గంటల ప్రార్థనా సమయంలో, బాబా సమాధి ప్రాంగణంలో





ఆయన ఉండటం పాఠకులు గమనించే వుంటారు. ఈ దఫా మెహెరాబాద్ వెళ్ళినప్పుడు వారికి జైబాబా చెప్పండి. ఇకపై కృష్ణనాయర్ మాటల్లోనే పరిశీలించండి.

***

మాది కేరళ రాష్ట్రం. పాల్‌ఘాట్ జిల్లా., కల్లూర్ గ్రామం.

నేను ఆరవ తరగతి చదువుతుండగానే మా నాన్న చనిపోయాడు.

ఆ తర్వాత మా మేనమామ దగ్గర వుండి చదువుకున్నాను. నాకు చదువుపై పెద్దగా ధ్యాస వుండేది కాదు. నేను 9వ తవగతి చదువుతున్న రోజుల్లో ఒక రోజున మా మేనమామతో నేను పరీక్షలు తప్పుతానని మా స్కూలు టీచర్ ఆయనతో చెప్పింది. అప్పటికింకా పరీక్షలే జరగలేదు. అంటే చదువు పట్ల నాకు గల ఆసక్తిని బట్టి అలా చెప్పారో ఏమో కానీ ఇంటికి వచ్చాక మా మేనమామ నన్ను చావగొట్టాడు. ఒంటిపై వాతలు తేలాయి. శరీరంపై రక్తం కారింది. అంత మొరటుగా ప్రవర్తించేసరికి కోపంతో ఇల్లు వదిలి, దామోదర్ అనే స్నేహితుడితో కల్సి బెంగుళూరు పారిపోయాను. అలా వెళ్ళే ముందు, మా అమ్మ దగ్గరున్న ఓ 300/- రూపాయలు దొంగిలించి పారిపోయాను. బెంగుళూరులో రజత్ అనే హోటల్లో దిగాను. తీసుకెళ్ళిన మూడు వందల రూపాయలతో నాలుగు నెలలు బాగానే గడిచింది. ఆ తర్వాత ఆ డబ్బులయిపోయాయి. నా సంగతి అంతా ఆ హోటలు యజమానికి చెప్పి ఏదైనా పని ఇప్పించమని అడిగాను. అలా నెలవారీ జీతానికి అదే హోటలులో పనికి కుదిరాను.

ఒక రోజున జర్మన్ ఓపెల్ కారొకటి వచ్చి మా హోటలు ముందు ఆగింది. అందులోంచి నలుగురు వ్యక్తులు దిగారు. వారందరూ మా హోటల్లోకి వచ్చి కాఫీ త్రాగారు. ఆ తర్వాత వారందరూ అవతార్ మెహెర్‌బాబా శిష్యులమని తెలిపారు. ఆ నలుగురు ఎవరనుకున్నారు. అందులో ఒకరేమో బాబా సోదరుడు - జాల్, మిగిలిన వాళ్ళు బాబా ప్రేమికులు - ఆదీ.కె.ఇరానీ, డా॥ డాంకిన్ వున్నారు.

'జాల్ నన్ను చూస్తూనే - మాతో వస్తావా? అని అడిగాడు. మంచి ఉద్యోగం జీతం ఇస్తామని అన్నాడు. నేనయితే 'రాలేనని' జవాబిచ్చాను. ఆ మర్నాడు మరలా వచ్చారు. తిరిగి తమతో వస్తావా? అని అడిగారు. అంతేకాదు ఒకసారి బాబా నిన్ను తీసుకురమ్మన్నారని చెప్పారు. అప్పుడూ నేను రాలేననే జవాబిచ్చాను. ఆ తర్వాత మూడో రోజున తిరిగి మా హోటలుకు జాల్ వచ్చి నన్ను మాతో వస్తావా? అని అడిగి నన్ను బాబా దగ్గరకు తీసుకెళ్ళి నిలబెట్టాడు. బెంగుళూరులో 'లింక్ బంగళాలో' బాబా బసచేశారు. బాబా నన్ను చూసి, నన్ను భయపడొద్దని చెప్పమని జాల్‌తో అన్నారు. అంతేకాదు ఈతనితో తనకు చాలా జన్మల సంబంధం వుందనీ జాల్‌ను చెప్పమన్నారు. కాబట్టి ఈతను తనతో వుండాలని కోరుతున్నానన్నారు.

ఐతే, గత 2-3 నెలలుగా, ఏ దిక్కులేనప్పుడు ఆ హోటలు యజమాని నాకు ఆసరాగా నిలిచాడు. అతనికి చెప్పకుండా ఇప్పటికిప్పుడు నీతో వచ్చేయగలనని నేను చెప్పలేనని బాబాతో అన్నాను. అందుకు బాబా అంగీకరించారు. నేను హోటలుకెళ్ళి మా యజమానితో జరిగినదంతా చెప్పాను. అతను అంతా ఆలకించి, వీరందరూ చూడబోతే గొప్ప ధనవంతులుగా కనిపిస్తున్నారు. ముంబాయి వాళ్ళు అంటున్నావు. మరి వాళ్లతో జాగ్రత్తగా వుండాలి సుమీ! అన్నాడు. ఇక ఆపై నీ ఇష్టం అనీ అన్నాడు మా యజమాని.

ఆ మాదిరిగా 1939 అక్టోబరు 19న భగవంతుడైన అవతార్ మెహెర్‌బాబా దరి చేరాను. నా కుటుంబ వివరాలన్నీ బాబా నన్ను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మా అమ్మకు నెలకు 30/- రూపాయలు మనీ ఆర్డరు పంపుతానన్నారు. అదే ప్రకారం ఆమె చనిపోయే దాకా ప్రతినెలా 30/- రూపాయలు మనీ ఆర్డర్ పంపే ఏర్పాట్లు చేశారు.

ఆ మాదిరిగా బాబాతో నా జీవనం ప్రారంభమయింది. బాబా హృదయం నవనీతం. ఎంతో మృదువైనది. కానీ బయటకు మాత్రం గంభీరంగా, ఉక్కు మనిషిలాగా, కఠినంగా కనబడతారు. ఎన్నో సంవత్సరాల తర్వాత ఆయన గురించి నాకు తెలిసింది చాలా స్వల్పమేనని చెప్పాలి. అవతారుడు అనంత దయాసాగరుడు. నేను ఆయనలో దైవత్వాన్ని,

## చట్టి బాబా

మెహెర్‌బాబా 1940 జూన్ నెలలో మెహెరాబాద్‌లో ఏకాంత వాసంలో వున్నారు. బాబా ఆదేశానుసారం నేను బెంగుళూరు నుండి 'చట్టి బాబా' అనే మస్తును మెహెరాబాద్‌కు తీసుకెళ్ళాను. చట్టి బాబా చాలా ఎత్తుగా ధృఢంగా వుండేవాడు. ఆ రోజుల్లో మెహెరాబాద్ కొండపైన మస్తుల ఆశ్రమం వుండేది.

నన్ను చాలా రోజులపాటు చట్టి బాబా సేవకునిగా నియమించారు. ఒకరోజున చట్టి బాబా నాతో మాట్లాడుతూ యూరోప్‌లో ప్రజలు ఎన్నో బాధలు అనుభవిస్తున్నారని చెప్పాడు. బాబా చట్టిబాబాకు నిత్యం బక్కెట్లతో నీళ్ళు నింపి స్నానం చేయించేవారు. సుమారు 150-200 బక్కెట్లతో స్నానం కొన్ని గంటలసేపు పట్టేది. స్నానం చేయడం పూర్తయ్యాక తిరిగి వెళ్ళి మట్టిలో కూర్చుని, ఒంటినిండా, తలపై నుండి మట్టి పోసేసుకునేవాడు. అందుకోసం బాబా ఆజ్ఞ ప్రకారం ఓ 15 బక్కెట్ల మట్టిని నేను సిద్ధంగా వుంచేవాడిని. చట్టిబాబా తనకు కావల్సినప్పుడు ఆ మట్టిని వుపయోగించుకునేవాడు. ఒక రోజున అలా మట్టిని తన తలపై పోసుకుంటూ - 'ప్రపంచంలో ఎక్కడ చూసినా ఆకలి చావులు - అనేక రుగ్మతలతో ప్రజలు కష్టాలు అనుభవిస్తారు. ఐతే బాబా వారందరినీ ఆ కష్టాల నుండి గట్టెక్కిస్తారని అన్నాడు.

ఒకరోజు రాత్రిపూట ఏమయిందనుకున్నారు. చట్టిబాబా ఒగుర్చుకుంటూ శ్వాస అందనట్లు చాలా ఇబ్బంది పడ్డాడు. ఉన్న ఫళంగా బాబా గదిని చేరుకుని దబ దబా





బాబా గది తలుపులు తట్టి 'లేవవయ్యా - లే - నిద్రలేచిపో' అన్నట్లు గట్టిగా కేకలు పెట్టాడు. ఆ మర్నాడు ఎప్పుడూ లేనిది తానుంటున్న గదిని స్వయంగా శుభ్ర పరుచుకున్నాడు.

ఆ మర్నాడు మధ్యాహ్నం తిరిగి బాబా గదికి వెళ్ళి మైసూరు కాకపోతే మరేదో గ్రామానికి వెళ్ళిపోతానని చెప్పాడు.

1940 జూన్ 9, ఆ తర్వాత మరో రెండ్రోజుల తర్వాత తిరిగి కోపంతో ఊగిపోతూ, ఆవేశంగా బాబా ఉంటున్న గదికి నేరుగా వెళ్ళి తలుపులు తట్టి బాబాతో ఇలా అన్నాడు.

నా ఇల్లు ఎందుకూ పనికి రాకుండా తగలబడి నాశనమౌతోంది. కణకణమని మండుతోంది. నాకు కాస్తంత నీడ కల్పించమని అడగటానికి వచ్చానని చట్టిబాబా - బాబాతో అన్నాడు. ఆ రాత్రికి బాబా వుంటున్న గదిలోనే పడుకున్నాడు. రాత్రిపూట కూడా కొన్ని గంటలసేపు ఏదో తనలోతానే మాట్లాడుతూనే వున్నాడు.

ఆ మర్నాడు బాబా ఇలా వివరించారు.

చట్టిబాబాకు ఆధ్యాత్మికంగా ఫ్రాన్స్ దేశంతో సంబంధం వుంది. ఆ దేశంలో జరుగుతున్న అలజడులతో చట్టిబాబా ఆ మాదిరిగా స్పందించాడు, ప్రవర్తించాడని బాబా వివరించారు. ఒకవేళ ఇటలీ కూడా యుద్ధంలో చేరితే, ప్రపంచ యుద్ధం తప్పనిసరి అవుతుంది. నేను అనుకున్నట్లు సర్వనాశనం జరుగుతుంది. ప్రజలకు అప్పుడు తెలుస్తుంది. తాము చూసేదంతా మాయ - మిధ్య అనే విషయం. అప్పుడు అర్ధమయి భగవంతుని వైపు దృష్టిసారిస్తారని మెహెర్‌బాబా అన్నారు.

## గొయ్యిలో పడ్డావయ్యా!!

ఆ రోజుల్లో నాతో పాటు మరో నలుగురు కుర్రాళ్ళం బాబా సేవలో వున్నాం. ఒకరోజున మమ్మల్లందర్నీ బాబా తన దగ్గరకు పిలిచారు. అలా పిలిచి మీ జీవితంలో ఏం చేద్దామనుకుంటున్నారు? అని ప్రశ్నించారు. మాలో ఒకడైన రాజు బాబాతో ఏదైనా వ్యాపారం చేయాలని వుంది బాబా అని చెప్పాడు. మరొకడు కాలప్ప అనేవాడు వంట నూనెల వ్యాపారం చేయాలని వుందని చెప్పాడు. మరొకడైన వెంకోబరావు వ్యవసాయం చేస్తానని బాబాతో చెప్పాడు. వారందరికీ - ఓ.కే. అన్నీ మీరనుకున్నట్లుగా ఆమోదించానన్నారు. ఆపైన నాకే చూస్తుంటే - 'నాకు బాబా కావాలి' అన్నాను. సరే నీకు భగవంతుడిని ఇస్తానన్నారు. ఆ తర్వాత నాకేసి చూసి నవ్వుతూ **'గొయ్యిలో పడ్డావయ్యా'.** ఇక నీకన్నీ కష్టాలే!! కష్టాలు - అని నవ్వుతూ చమత్కరించారు.

నన్ను - వెంకోబరావులను మెహెరాబాద్‌లో వుండమన్నారు. మిగిలిన ముగ్గురిని వారి కోర్కె మేరకు తగిన ఏర్పాట్లు చేసి వారి స్వగ్రామాలకు బాబా పంపివేశారు.

# మానవ మురికిలో పడిపోయాను

మెహెరాబాద్‌లో ఒక పెద్ద గుంట వుండింది. అందులోకి మస్తుల టాయిలెట్ల నుండి వచ్చే మలినాలను ఆ గుంటలోకి విడుదల చేసేవారు. ఒకరోజున ఏమయిందీ – పెద్ద వాన వచ్చి, ఆ గుంట పూర్తిగా వాన నీటితో నిండిపోయింది. ఏరుచ్ తండ్రి పాపా జెస్సావాలా ఆ సమయంలో అక్కడే వుండి ఆ గుంటలోకి చేరిన వాన నీటినంతా బక్కెట్లతో తోడివేయమన్నాడు. నేను ఆ పనిచేస్తూ, కాలుజారి వాననీళ్ళు – మలినంతో వున్న ఆ గుంటలో పడిపోయాను. ప్రాణం మీదకి వచ్చి, అయ్యా ఎవరైనా సహాయం చేయండని గట్టిగా కేకలు వేయగా వెంకోబరావు వచ్చి, నా చేతిని పట్టి బయటకు లాగాడు. మలినంతో నిండిన నా శరీరాన్ని చూసి బాబా నీ వెందుకు ఆ ప్రాంతానికి వెళ్లావని అడిగారు. నేను పాపా జస్సావాలాను చూపించి, జరిగినదంతా బాబాతో చెప్పాను. బాబా పాపా జస్సావాలావైపు కోపంగా చూసి, నన్ను 16 సార్లు మంచినీళ్ళతో స్నానం చేయమన్నారు. అందుకోసం లెక్క తప్పకుండా ఉండేందుకు నాకు చిన్నపాటి రాళ్లు 16 ఇచ్చారు. స్నానం చేశాక, నా శరీరం తడి ఆరిపోయి గట్టి పడిందని చెప్పాను. దాంతో బాబా స్త్రీ మండలి దగ్గర్నుంచి నూనె తెప్పించి, ఒంటిపై రాయమని ఇచ్చారు. ఆ గొయ్యి శుభ్రం చేసేటప్పుడు ఏమైనా బాధపడ్డావా? అని బాబా నన్ను అడిగారు. అలాంటిది ఏమీ లేదని అన్నాను. నీవు నీవుగానే అపరిశుభ్ర పదార్థానివి. అది గమనించావా? అలాంటి అపరిశుభ్ర మలినంతో ఎందుకు జీవిస్తావు? అన్నారు. నీకు అసహ్యం వేయడం లేదా? నఖశిఖ పర్యంతం అనేక కోర్కెలనే మలినంతో నిండి వున్నావని అంటూ, అవన్నీ పోయేలాగా శుభ్రపరచుకో అని బాబా అన్నారు.

# కోటి సూర్యకాంతి పుంజం

మెహెర్‌బాబా 1940 ఆగస్టు నెలలో మెహెరాబాద్‌లో ఎగువ కొండపైన కఠిన ఏకాంతవాసంలో వున్నారు. బాబా ఏకాంతవాసం కోసం ఒక ప్రత్యేక గది వుంది. బాబాకేదైనా అవసరమనిపిస్తే, ఆ గదికి వున్న ఒకే ఒక కిటికీ ద్వారా అక్షరఫలకాన్ని బయటపెట్టి తగిన సూచనలిచ్చేవారు. నేను ఆ గది బయట కాపలా వుండేవాణ్ని. బాబా ఏకాంతవాసంలో వుండే సమయంలో ఎవ్వరూ బాబాని చూడటానికి అనుమతి వుండదు. నేను కూడా బాబా గంటకొట్టి పిలిచినప్పుడే వెళ్ళాలి. అలా వెళ్ళినప్పుడు కూడా బాబాని చూడొద్దన్నది ఆదేశం. భోజన సమయంలో గంటకొడితే, భోజనం నేను తీసుకెళ్ళినా, బాబాని చూడకుండా, ఆ ట్రే అక్కడ అరుగు మీద వుంచేవాణ్ని. ఆ తర్వాత బాబా భోజనం పూర్తయ్యాక తిరిగి గంటకొట్టినప్పుడు బాబా తినిన పాత్రలు తీసుకెళ్ళేందుకు తిరిగి వెళ్ళేవాడిని. నేను బాబావారున్న కాంపౌండులోకి వెళ్ళే ముందరే నేను కూడా నేనొచ్చినట్లు సంకేతంగా గంటకొట్టి వెళ్ళాలి. ఒకవేళ బాబా తన ఏకాంతవాస గది





బయట వుంటే – నా కంట బడకుండా గదిలోకి వెళ్ళేందుకు సంకేతంగా నేను కొట్టిన గంట వుండేది.

అయితే, ఒకరోజున మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో నేను యధా ప్రకారం ఏకాంతవాస ప్రాంతానికి దూరంగా ఆరుబయట నా డ్యూటీలో వున్నాను. అక్కడ కుర్చీలో కూర్చుని వున్నాను. ఆ సమయంలో బాబావారు గంట కొట్టినట్లు నాకు వినిపించింది. దాంతో నేను ఏకాంతవాస ప్రాంగణపు గేటు తెరిచి లోనికి వెళ్ళాను. మెహెర్‌బాబా తన ఏకాంతవాస గది బయట నిల్చుని వున్నారు. కోటి సూర్యకాంతి పుంజాలతో ఆయన దేహం మిరుమిట్లుగొల్పుతూ భీకర ప్రకాశవంతంగా వుంది. ఆ కాంతిని చూసి నేను తట్టుకోలేక, కళ్ళు తిరిగి, పట్టు తప్పి, నన్ను నేను మరచిపోయి నేలకొరిగిపోయాను. అలా నేను పడిపోవడంతో బాబా వేగంగా వచ్చి నా ఎడమ మోచేయి పైభాగాన్ని గట్టిగా పట్టుకుని నన్ను లేవదీశారు. అలా బాబా లేపినప్పుడు నా భుజం క్రిందిభాగాన వున్న కండ తీవ్రంగా గాయపడింది. ఆ గాయపు నెప్పికి తిరిగి నేను యధాస్థితికి వచ్చాను.

ఎందుకు ఇక్కడికి వచ్చావని? బాబా నన్ను గద్ధించి ప్రశ్నించారు. చచ్చిపోదామనుకున్నావా? అని తిరిగి ప్రశ్నించారు. కాలి మసి అయిపోదామనుకున్నావా? అని తిరిగి గుచ్చి గుచ్చి కోపంతో ప్రశ్నించారు. గ్రుడ్డివాడివి అయిపోదామనుకున్నావా? అన్నారు.

గంట మ్రోగినట్లు వినబడితే అని బాబాకు జవాబివ్వబోయాను.

గంట ఎవరు కొట్టారంటావ్? అని బాబా ప్రశ్నించారు.

నాకు తెలియదు బాబా అన్నాను.

నిజానికి గంట ఎవరూ కొట్టలేదు, నేను పొరబడ్డానని తెలుసుకున్నాను.

ఆ తర్వాత ఐదు నిముషాలకు నా ముఖాన్ని తన చేతుల్లోకి తీసుకొని, సరేలే బాధ పడొద్దని ఓదార్చారు.

ఆ తర్వాత బాబా నన్ను క్షమించానన్నారు. జరిగిందేదో జరిగిపోయింది. మరచిపో! అన్నారు బాబా. అదేరోజు రాత్రి 8 గంటలకు నేను రాత్రి కాపలాలో వున్నాను. నన్ను పిలిచి కాళ్ళు పట్టమన్నారు. కాళ్ళు నొప్పిగా వున్నాయనీ అన్నారు. నేను సాధారణంగా, బాబా కాళ్ళు పట్టమన్నప్పుడు నా రెండు చేతులతో గట్టిగా నొప్పితగ్గేలా పట్టేవాడిని. కానీ, ఈరోజు ఎడమచేతికి దెబ్బతగలడం వల్ల ఒంటిచేత్తోనే కాళ్లు పడుతుండటంతో, ఏమయింది సరిగ్గా కాళ్ళు పట్టడంలేదని? బాబా ప్రశ్నించారు.

తిరిగి నీకేమైందీ రోజునని అడిగేసరికి నా ఎడమ చెయ్యి పూర్తిగా నిర్వీర్యమయిందని, ఆ చేత్తో ఏ పనీ చేయలేకపోతున్నానని చెప్పాను.ఆ మర్నాడు ఈ విషయాన్ని తనకు మండలి హాలులో వున్నప్పుడు గుర్తుచేయమని బాబా అన్నారు.

ఆ మర్నాడు బాబాతోకల్సి దిగువ మెహెరాబాద్ మండలి హాలుకి వెళ్ళాను. బాబా

సమక్షంలో నా ఎడమ చేతిక యిన గాయం తీరుని బాబా ఎదుట అందరికీ వివరంగా చెప్పాను. ఆ సమయంలో బాబా సమక్షంలో డా॥ నీలు, డా॥ డాంకిన్ మరి ఇతర డాక్టర్ ఒకరు ముంబాయి నుంచి వచ్చినవారు అక్కడే వున్నారు. బాబా ఆజ్ఞ ప్రకారం వాళ్ళు నా ఎడమచేతిని పరీక్షించారు. నా ఎడమ భుజం మోచేయి మధ్యభాగంలో కండభాగం – ఎడమ జబ్బ తీవ్రంగా నుజ్జయింది. వారా ప్రాంతమంతా పరీక్షించి జబ్బ శుభ్రంగా వుంది. అక్కడ వుండే కండరాలు తెగిపోతే బాగుచేయడం కష్టం. కానీ, నా విషయంలో ఏమీ కాలేదని బాబాతో చెప్పారు. ఇది విని బాబా – ఏమి డాక్టర్లయ్యా? మీరని వారివైపు చిన్నచూపుగా చూసి చమత్కరించారు.

బాబాతో తిరిగి ఎగువ మెహెరాబాద్‌కు వచ్చేశాను. ఆ రోజు రాత్రికి బాబా కాళ్ళు పడుతూ నా ఎడమ చేతివల్ల సరిగ్గా కాళ్ళు పట్టలేకపోతున్నానని నా అసహాయిత తిరిగి బాబాతో చెప్పాను. దీంతో బాబాకు కోపం వచ్చింది. తిండి మాత్రం యధా ప్రకారం తింటున్నావు. పనిమాత్రం శూన్యం అన్నట్లు నాపై కోపగించుకున్నారు. నన్నేమి చేయమంటావ్? నా ఎడమ చేతి బాధ అలావుంది అని వాస్తవాన్ని మరోమారు బాబాకు విన్నవించుకున్నాను.

ఆ తర్వాత బాబా స్వయంగా నా చేతికి తగిలిన గాయాన్ని పరీక్షించి, ఏమీ కాలేదులే! 'ఫో' అని ప్రేమతో గాయమయిన ప్రాంతంలో తన చేతితో స్పృశించారు. ఆ దరిమిలా నొప్పి తీవ్రత తగ్గింది, కానీ పూర్తిగా మాత్రం నయం కాలేదు. ఈ చేతినొప్పి బాబాను స్మరించుకునేలా చేసింది. ఇది భగవంతుడిచ్చిన బహుమతిగా భావించాను.

---

## వివాహం

శ్రీ జటా శ్రీనిబాబు, శ్రీమతి సత్యగౌరి గార్ల ఏకైక కుమార్తె చి॥ల॥సౌ॥ మెహెరాంజలి వివాహము చి॥ సంతోష్ కుమార్ తో సూర్య కళామందిరం, సినిమా రోడ్, కాకినాడలో 01.12.2011, గురువారం రాత్రి గం॥ 9.11 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు.

## ధీరం–కొట్రల వారి వివాహం

శ్రీమతి ధీరమ్ పద్మ, శ్రీ ఫణినాథ్ గార్ల కుమార్తె చి॥ల॥సౌ॥ మెహెర్ వినీత వివాహం, శ్రీ కొట్ర వెంకటరావు, కళ్యాణి గార్ల కుమారుడు చి॥ మెహెర్ సచిత్ ఆనంద్‌తో హైదరాబాద్‌లో డిశంబరు ఒకటో తేదీన ఉ. 9 గంటల ప్రాంతంలో వైభవంగా జరిగింది. బాబా ప్రేమికులు పలువురు వివాహానికి హాజరయి నూతన దంపతులను ఆశీర్వదించారు.





# తప్పిపోయిన తనయుడు

శ్రీ కేరేవాలా ఇటీవల (డిసెంబరు 3–4, 2011) హైదరాబాద్‌లోని కోఠి బాబా సెంటర్, బాబా సందేశాలపై ప్రసంగిస్తూ అవతారునికి అన్నీ అవగతమేనని తెలియజేసే బాబా సందేశాన్ని ఒక చక్కని కథ రూపంలో వర్ణించి వివరించారు. బాబా ఆ సమయంలో మహాబళేశ్వర్‌లో వున్నారు. ఉన్నఫళంగా ఒక రోజున తన మండలి సభ్యుడైన ఛాంజీని పిలిచి, నీవు అర్జంటుగా టౌన్‌లోకి వెళ్ళి ఒక 15–16 సంవత్సరాల చురుకైన కుర్రవాడిని ఒకడిని తనకు సహాయకుడిగా పనిచేసేందుకు తీసుకు రమ్మనమని ఆదేశించారు. ఛాన్జీ ఆ పట్టణమంతా తిరిగి, ఒక హోటల్‌లో పనిచేస్తున్న, బాబా సూచించిన మాదిరి వున్న ఒక కుర్రవాడిని చూసి, హోటలు యజమానితో మాట్లాడి అతడిని ఎలాగో ఒప్పించి, ఆ కుర్రవాడికి ఆ హోటల్ యజమాని ఇచ్చే జీతానికి రెట్టింపు జీతం తన యజమాని దగ్గర ఇప్పిస్తానని ఒప్పించి, చాన్జీ ఆ కుర్రాడిని బాబా ఎదుట ప్రవేశపెట్టాడు.

ఆ కుర్రాడిని చూస్తూనే బాబా తన అంగీకారం తెలిపారు. కానీ, కుర్రవాడి కాలికి ఏదో దెబ్బ ఉండటం గమనించి, ఇతడిని వెంటనే పూనే తీసుకెళ్ళి బాబా ప్రేమికుడు డా॥ డాంకిన్ దగ్గర చికిత్స చేయించమని ఆదేశించారు. అతగాడి కాలికి వున్నది చాలా చిన్న గాయం. దానికి చికిత్స చేయించడానికి పూనే దాకా వెళ్ళాలా? ఊర్లోనే దగ్గర్లో ఎందరో డాక్టర్లు ఉన్నారు కదా! అని చాన్జీ అనుకున్నా, బాబాకు ఎదురు సమాధానం చెప్పే ధైర్యం లేక, విధేయతతో ఆ కుర్రాడిని తీసుకుని చాన్జీ పూనే బయల్దేరాడు. అలా బయల్దేరుతుంటే చాన్జీతో బాబా మరోమాట అన్నారు. ఆ కుర్రాడిని డా॥ డాంకిన్ దగ్గరకు తీసుకెళ్ళే ముందర, పూనేలోని తన తొలితరం శిష్యుడైన సదాశివ పటేల్ ఇంటికి తీసుకెళ్ళమని ఆదేశించారు. ఆ ప్రకారం పూనే చేరుకున్న చాన్జీ, తొలుత సదాశివ పటేల్ ఇంటికి వెడుతుంటేనే, సదాశివ పటేల్ ఇంటికి బాగా దగ్గరలోని, చౌరాస్తాలోగల వీది బావి దగ్గర మహిళలు మంచి నీళ్ళు చేదుకుంటున్నారు. పబ్లిక్ కుళాయిలు ఇంకా రాని పురాతన రోజులవి. ఆ బావి ప్రక్కనుంచి వెళ్తుంటేనే, అక్కడున్న మహిళల్లో ఒక ముస్లిం మహిళ చాన్జీతో వున్న కుర్రవాణ్ని చూసి, వాని దగ్గరకి వేగంగా వచ్చి, ప్రేమతో తన గుండెకు హత్తుకుంది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న తప్పిపోయిన తన కొడుకు తిరిగి ఇంటికి వచ్చాడన్న పట్టలేని ఆనందంతో ఆమె కేరింతలు కొట్టింది. ఇదంతా గమనిస్తున్న చాన్జీ ఆశ్చర్యపడుతూ తల్లీ – బిడ్డలిద్దరూ కలుసుకున్నారన్న తృప్తితో సదాశివ పటేల్ ఇంటికి వెళ్ళి, జరిగినదంతా వివరంగా చెప్పాడు. ఐతే, బాబా ఆదేశాల ప్రకారం ఆ కుర్రవాడి కాలికి డా॥ డాంకిన్ దగ్గర చికిత్స చేయించాలి కదా. ఇప్పుడేం చెయ్యాలన్న సందేహంతో బాబాకు టెలిగ్రాం పంపుదామని ప్రయత్నిస్తుండగానే My work is over, Return back అని చాన్జీకి మెహెర్‌బాబా దగ్గర నుండి టెలిగ్రాం వచ్చింది.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

**సతారా (జూన్, జూలై, 1947)** ఈ ఆశ్రమ ఉదంతం సంగ్రహంగా వుంటుంది. అంతమాత్రంచేత ఇది అంత ముఖ్యమైనదికాదని భావించకూడదు. అది ప్రధానంగా చాచాతోను ఆలీషాతోను సంబందించినది. వీళ్ళ కథలు ఇదివరలోనే చెప్పడం జరిగింది.

1947 మే 25వ తేదీన బాబా సపరివారంగా మహాబలేశ్వర్ వదలి సతారాకు వెళ్ళారు. సతారా పురాతన పట్టణము. మహారాష్ట్ర సామ్రాజ్య సంస్థాపకుడైన శివాజీ మహారాజ్‌తో సంబంధం ఉన్న నగరంగా అది ప్రసిద్ధివడసింది. డిల్లీని పరిపాలించిన మొఘల్ చక్రవర్తులలో కడపటివాడయిన ఔరంగజేబుకి ప్రక్కలో బల్లెంవంటివాడు శివాజీ.

రైలుస్టేషన్ ఎక్కడో పదిమైళ్ళ దూరంలో ఉన్నందువల్ల కాబోలు సతారా నగరం అంత అభివృద్ధి చెందలేదు. అయినా దానికి నిరాడంబరమైన గ్రామీణ ప్రాంతపు సొగసు ఎంతైనా వున్నది. ఆ పట్టణానికి వెనుకనే ఎత్తుగా నిటురుగా వున్న 'అజింక్యతారా' యొక్క వెయ్యి అడుగుల ఏటవాలు పచ్చికతోనిండి శోభాయమానంగా వుంటుంది. యాభై అడుగుల ఎత్తునవున్న నల్లరాతి పీఠంగల సహజమైన ఈ దుర్గం మీద ఆ రాతితోనే కట్టబడిన ఆ గొప్పకోట యొక్క గోడలు కనిపిస్సాయి. 'అజింక్యతారా' అంటే దుర్జేయమైన నక్షత్రం అని అర్దం. ఆనాటి మొగలులు దానిని 'అజ్మత & ఆరా' అనేవారు. అంటే ఘనతకు అలంకారము లేక ఘనమైన, సుందరమైన తోటలతో నిండి విశాలమైన భవనములు గలిగిన ఆ నగరంలో ఒక భాగంలో మూడు నాలుగు గృహములు బాబా యొక్క వివిధ బృందముల కొరకు తీసికొనబడెను. అక్కడ పూర్వము సైనికులు నివాసముండెడివారు. కాని ఈ ఇళ్ళు తరుచుగా కాపురాలు ఉండని అలంకారాలు కలిగి ఉన్నట్లు కనిపిస్తాయి. అందులో ఒక ఇల్లు పాతదైనా ఎత్తుగా ఉండి బాగా గాలి వెలుతురూ వచ్చేలా ఉన్నది. దానికి వెల్లవేసి రంగులు కూడా వేయబడ్డాయి. క్రింద రాళ్ళు పరచబడ్డాయి. బాబా కార్యార్ధం సతారాకు తీసికొని రాబడిన మస్తులు ఉండడానికి వీలుగా బాగా ఉన్నది.

భారతదేశంలో వివిధ బాగాల నుండి – సింధు, కాశ్మీర దేశాల నుండి కూడా – మస్తులను తీసికొని రమ్మనమని బాబా వారి శిష్యులనేక మందికి ఆదేశాలు పంపించారు. కాని మహాబలేశ్వర్‌లో వలెనే ఎంత కష్టపడి పని చేసినా ఒక్కొక్కపుడు ఎందుచేతనో ఫలితం దక్కదు. మొదటి కొద్దిరోజులలోనే ఆలీషాను తీసుకురమ్మని మనిషిని పంపారు. అహమద్‌నగర్ నుంచి వచ్చిన ఈ ఆనందకరమైన వృద్ధ జమాలీ మస్తుతో వెంటనే పని ప్రారంభించేరు. ఏడవ భూమికకుచెందిన (మహాత్ముడు) మజ్జూబ్ – అయిన చాచాను ఏ అదృష్టరేఖ వల్లనో లేక బాబా యొక్క అంతరంగ సహాయము వల్లనో అజ్మీర్ నుండి





సతారాకు తీసుకురావడం బైదుల్ జయంపొందిన కారణంవల్ల కాబోలు సతారా మస్తు ఆశ్రమం ఇతర ఆశ్రమాలకంటే బాగా ఉన్నతస్థాయిని పొందింది. చాచా ఈ ఆశ్రమంలో అయిదు వారాలపాటు ఉన్నాడు. మండలితోను, మొత్తం ప్రపంచంతోను బాబాకి వున్న సంబంధం ఆయన చాచాతో చేసే పనిమీద ఆధారపడి ఉన్నట్లు కనిపించింది. చాచా చెప్పినట్లు వినేటప్పుడు, అతనితో సులభంగా ఉన్నప్పుడు బాబా అత్యంతమైన ఆనందంతో ఉండేవారు. ఆగ్రహశ్రేణికి చెందిన మస్తు పరమానందంగా ఉండడంకంటే బాబాకి సంతోషకరమైనదింకేదీ లేదు. ఆధ్యాత్మికంగా ఉత్తీర్ణుడవడమే కాకుండా మానవకోటిని ప్రేమించి మానవ అభ్యుదయం కోసం తాను స్వచ్చందంగా పరిపూర్ణ మానవుడై సాదారణ మానవునివలె సుఖదు:ఖముల ననుభవించేవాడే సద్గురువు. బాబా ఒక మంచి వస్తుతో పనిచేసేటప్పుడు, తాత్కాలికంగా ఆ పనిలోనే నిమగ్నమైపోయి, ఆయన భోజనం, ఆయన నిద్ర, ఆయన బట్టలు, ఆయన మండలి అన్ని మరిచి పోయి అదే ప్రపంచంలా ఉండిపోతారు. బాబా ఇంత సంతోషంగా పని చేస్తుంటే మండలివారంతా ఆనందించినప్పటికీ ఆయన ఇంత పట్టుదలతోను, కనికరం లేకుండా తనశక్తిని వినియోగించి పనిచేస్తూంటే వారికి అపమితాశ్చర్యం కలుగుతుంటుంది. అటువంటి సమయాల్లోనే చిక్కుతో నిండిన ఆయన శారీరక యంత్రాన్ని అదిచెడిపోతుందేమోనన్న ఆలోచనైనా లేకుండా, ఊపిరాడకుండా దానిమీ ఒత్తిడిచేసి పనిచేస్తారు.

సతారాలో చాచా ఉన్నప్పుడు బాబా జీవిత విదానం అలా వుండేది. ఆయన పనివిషయంలో చాచా ఒక్కడూ నూర్గురు సామాన్య మస్తులతో సరి అని బాబా బైదుల్‌తో అన్నారు కూడాను. బాబా తలుపులు మూసుకుని గంటల కొలది చాచాతో కూర్చుని ఏంపనిచేస్తారో ఏమిటో తెలియదుగాని ఆసమయాలలో మాత్రం ఆశ్రమంలోకి వచ్చే వాళ్ళు శబ్దం చేయకుండా మున వేళ్ళమీద నడిచి సద్దు లేకుండా గుసగుసలాడుతూ మాట్లాడేవారు. బాబా మాత్రం ఆపనేమిటో అంతంత దీర్ఘకాలం ఎందుకు పడుతుందో చెప్పేవారుకారు. చాలాసేపు ఏకాగ్రంగా కూర్చుని చేసేపని ఏదో చేసివుండాలి. అక్కడనుంచి బయటకు వచ్చేటపుడు చూస్తే ఎంతో అలసిపోయి, పాలిపోయి బయట ఆరోజు అంతవేడిగా లేకపోయినా, చెమటపట్టి బట్టలన్నీ తడిసిపోయి కనిపించేవారు.

చాచా, ఆలీషాలు మినహా ఇంక సతారా ఆశ్రమానికి ఇద్దరే మస్తులను కరాచీ నుంచి తీసుకువచ్చారు. చాచా ఆలీషాలతో పోలిస్తే వీళ్ళు ఏమీ ప్రాముఖ్యతకలవాళ్ళుకారు, సామాన్యులే. బాబా వారిని స్నానముచేయించి, బట్టలు తొడిగించి, ఆహారం తినిపించి వారి సాంగత్యం రెండు రోజులుచేసి మళ్ళీ వారిని కరాచీ పంపించివేశారు. వాళ్ళు ఎనిమిదోరకం మస్తులు. వీళ్ళమీదకంటే బాబా తన శక్తులను చాచా ఆలీషాలమీదే కేంద్రీకరించారని తెలిసిపోతుంది. వారిని పాయాజీ, బాబాజీ అంటారు. అనుబంధంలో 'సతారా' క్రింది వీరివర్ణన కనిపిస్తుంది. జూలై 10వ తేదీన చాచాతో తన పని పూర్తయినదని చెప్పేసి అతనిని ఆజ్మీర్ పంపించేసేరు.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,

అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.